01ATP26F_01ATP26F.qxd 26-12-2023 PM 11:28 Page 1

అనంతపురం/శ్రీ సత్యసాయి వార్త

తెలుగు జాతీయ దినపత్రిక

బుధవారం 27 డిసెంబర్ 2023 పేజీలు : 04

జాతి సమైఖ్యతను చాటిన సర్వధర్మ సమ్మేళనం

- ప్రత్యేక ఆకర్షణగా నిలిచిన గజల్ శ్రీనివాస్

మాట్లాడుతున్న గజల్ శ్రీనివాస్

పురస్కారాన్ని అందుకుంటున్న గజల్ శ్రీనివాస్

పురస్కారాలు అందిస్తున్న గజల్ శ్రీనివాస్,తాజ్‌బాబా

పెనుకొండ, డిసెంబర్ 26 ప్రభాతవార్త

ప్రపంచ ప్రసిద్ధి గాంచిన శ్రీ బాబయ్య స్వామి ఉరుసు మహోత్సవాల్లో భాగంగా నిర్వహించిన జాతీయ సమైక్యతా పురస్కారాలు ప్రధానోత్సవంలో సర్వధర్మ సమ్మేళనం జాతి సమైక్యతను చాటింది. ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన గజల్ శ్రీ నివాస్ ఈ కార్యక్రమంలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. పెనుకొండ దర్గా వంశపారపర్య పీఠాధిపతి తాజ్ బాబా అధ్యక్షతన దక్షిణ భారతదేశంలో సుప్రసిద్ధి గాంచిన పెనుకొండ హజరత్ బాబాఫకృద్దీన్ దర్గా 751వ ఉరుసు సందర్భంగా దర్గా సందల్ మహల్ సమీపంలో సర్వమత సమ్మేళ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గజల్ శ్రీనివాసులు పాల్గొన్నారు. తన గజల్స్ ద్వారా మానవులంతా ఒక్కటేనని కులం, మతం,జాతి వే రైనా మనం కొలిచే దేవుడొక్కడే అని ఆయన సందేశాన్ని ఇచ్చారు. ఇంతటి గొప్ప కార్యక్రమాన్ని ప్రతి సంవత్సరం నిర్వహిస్తున్న పీఠాధిపతి తాజ్ బాబా మనందరికీ ఆదర్శమన్నారు. అనంత సాహిత్య అకాడమీ, యునైట్ టిప్పు సుల్తాన్ ఫెడరేషన్ సంయుక్త ఆధ్వర్యంలో గజల్ శ్రీనివాసులకు జాతీయసమైక్యతా జీవన సాఫల్య పురస్కారాన్ని తాజ్‌బాబా అందించారు. ఎమ్మెల్సీ షేక్ మహ్మద్ ఇక్బాల్, డియస్‌పి హుస్సేన్ పీరా, శ్రీనివాసులు, తహశీల్దార్ నాగరాజు, ఉత్తమ సామాజిక కార్యకర్త జెఇ వెంకటస్వామి, విద్యాప్రధాత మొహిందర్ జీత్‌సింగ్, ఉత్తమ ఐక్య సిక్కు సామాజిక కార్యకర్త డాక్టర్ హేమలత, జనాబ్ హజీ ఇబ్రహీం సాబ్, జనాబ్ ఎన్.ఆరిఫ్‌అలీ, మొహ్సిన్-ఇ-కయేనాథ్ ఫౌండేషన్, జనాబ్ మౌలానా సయీద్ బాఖావి, ఉత్తమ సామాజిక కార్యకర్త, ఇందాద్ తదితరులకు జాతీయ సమైక్యతా పురస్కారాలను అనంత సాహిత్య అకాడమీ అధ్యక్షులు జాబిలి చాంద్ బాషా, ఆలిండియా టిప్పుసుల్తాన్ యునైటెడ్ అధ్యక్షులు ఉమర్ ఫరూక్, ఖాస్తు అందజేశ్శారు. ఈ కార్యక్రమంలో రవి జై శంకర్ గురూజీ, మాజీ సర్పంచు శ్రీనివాసులు, తెలుగు, ఉర్దూ కవులు తదితరులు పాల్గొన్నారు.

ఆడుదాం ఆంధ్ర దేశానికే ఆదర్శం

- జిల్లా ప్రజా ప్రతినిధులు, అధికారులు - అట్టహాసంగా ఆడుదాం ఆంధ్ర కార్యక్రమం

అనంతపురం సిటీ, డిసెంబర్ 26 ప్రభాతవార్త

ఆడుదాం ఆంధ్ర కార్యక్రమం దేశానికే ఆదర్శంగా నిలుస్తోందని పలువురు ప్రజా ప్రతినిధులు కొనియాడారు. నగరంలోని పిటిసి మైదానంలో ఆడుదాం ఆంధ్ర కార్యక్రమాన్ని అట్టహాసంగా ప్రారంభించారు. కార్యక్రమంలో అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి, ఎంపి తలారి రంగయ్య, జడ్పి చైర్మన్ బోయ గిరిజమ్మ, జిల్లా కలెక్టర్ గౌతమి, జాయింట్ కలెక్టర్ కేతన్‌గార్గ్, నగర మేయర్ వసీం, డిప్యూటీ మేయర్లు వాసంతి సాహిత్య, కొగటం విజయభాస్కర్‌రెడ్డిలు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా తొలుత జాతీయ జెండాను క్రీడా జెండాను ఆవిష్కరించారు. అనంతరం క్రీడాకారుల మార్చ్ ఫాస్ట్‌ను తిలకించి క్రీడా జ్యోతిని వెలిగించారు. అనంతరం బెలున్‌లను ఎగురవేసి ఆడుదాం ఆంధ్ర క్రీడలను ప్రారంభించారు. అనంతరం క్రీడాకారులను పరిచయం చేసుకుని ఆయా క్రీడలను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి దేశానికి సూర్తిగా నిలిచేలా ఆడుదాం ఆంధ్ర కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారన్నారు. గ్రామీణ ప్రాంతాల్లోని క్రీడాకారులను వెలుగులోకి తీసుకుని రావాలన్నదే ఆడుదాం ఆంధ్ర కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యమన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న క్రీడాకారులకు ఆల్‌ద బెస్ట్ చెబుతూ భవిష్యత్తులో మరింత ఉన్నతస్థాయికి చేరాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో పలువురు అధికారుల, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

ప్రజా ప్రతినిధులతో కలిసి క్రీడా జ్యోతి ఆవిష్కరిస్తున్న జిల్లా కలెక్టర్

ఎన్నిసార్లు అరిగిపోయిన రికార్డు వేస్తావ్ ప్రకాష్‌రెడ్డి

బాబు షూరిటీ -భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న దృశ్యాలు

- నువ్వు పదిసార్లు మాట్లాడినా ఒక్కటే.. నేను ఒక్కసారి మాట్లాడినా ఒక్కటే..
- నీ హయాంలో నియోజకవర్గంలో ఏపని చేశావ్.. ఏది పూర్తి చేశావ్..
- గార్మెంట్స్ పరిశ్రమ ఇంకెప్పుడు వస్తాయి..
- భవిష్యత్‌కు గ్యారెంటీ కార్యక్రమంలో పరిటాల సునీత

రాప్తాడు, డిసెంబర్ 26 ప్రభాతవార్త

ఎమ్మెల్యే ప్రకాష్‌రెడ్డి నిత్యం పాడిందే పాడరా.. అన్నట్టుగా అరిగిపోవడం రికార్డు వేస్తున్నారని మాజీ మంత్రి పరిటాల సునీత విమర్శ లు చేశారు. రాప్తాడులో నాల్గవ రోజు కూడా బాబు షూరిటీ -భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమాన్ని నిర్వహించారు. స్థానిక నాయకులు, కార్యకర్తలతో కలిసి ఇంటింటికీ వెళ్తూ.. మినీ మేనిఫెస్టోలోని పథకాల గురించి వివరించారు. ముఖ్యంగా మహిళలకు ఆర్టిసి బస్సుల్లో ఉచిత ప్రయాణం, ప్రతి నెల 1500 రూపాయలు, ఉచితంగా మూడు గ్యాస్ సిలెండర్లు, ఇంట్లో ఎంత మంది పిల్లలున్నా.. అందరికీ అమ్మకు వందనం లాంటివి ఉన్నాయని వివరించారు. అలాగే రైతులకు పెట్టుబడి సాయం కింద 20వేల రూపాయల అందిస్తామన్నారు. ఈసందర్భంగా సునీత మాట్లాడుతూ.. ఎమ్మెల్యే ప్రకాష్‌రెడ్డి పది సార్లు మాట్లాడినా ఒక్కటే అంశం ఉంటుందని, పరిటాల కుటుంబంపై విమర్శలు తప్ప వేరే పని లేదన్నారు. నువ్వు అడిగిన ప్రతిప్రశ్నకు తాను సమాధానం ఇచ్చానని, కానీ నేను చెప్పిన వాటికి నీ సమాధానం ఎక్కడ అని ప్రశ్నించారు. ఎ స్కేనీ సంస్థ రోడ్డు కాంట్రాక్టు తీసుకుందని, కానీ రోడ్డు పనులు వేయనివ్వకుండా అడ్డుకున్నది ఎవరు, సబ్ కాంట్రాక్టర్లకు ఇచ్చి.. మళ్లీ వాల్లను కప్పం కట్టమని బెదిరించింది ఎవరని నిలదీశారు. ఎస్కేసి సంస్థ కాంట్రాక్ట్ రద్దు చేయమని, పనుల అంచనాలు పెంచి మళ్లీ టెండర్లు పిలవమని సీఎం జగన్‌కు లేఖ రాసింది నువ్వు కాదా అని ప్రశ్నించారు. అసలు మేము చేసిన పనులకు ఇప్పటి వరకు ఎందుకు బిల్లులివ్వలేదో చెప్పాలని డిమాండ్ చేశారు. వాస్తవాలు ఇలా ఉంటే పరిటాల కుటుంబంపై నిందలు వేస్తూనే ఉంటారన్నారు. అసలు రాప్తాడు నియోజకవర్గంలో నీ హయాంలో ఏ పని ప్రారంభించావ్.. ఏది పూర్తి చేశారో చెప్పాలన్నారు. కానీ మా ప్రభుత్వ హయాంలో ఎన్ని పనులు చేశానో ఏ గ్రామానికి వెళ్లినా కనిపిస్తాయన్నారు. పేరూరుకు కూడా నీరిచ్చేవారమని, కానీ ప్రభుత్వం మారడం వలన మీ చేతకాని తనం వలన అది ఆగిపోయిందన్నారు. రాప్తాడు నియోజకవర్గానికి గార్మెంట్స్ పరిశ్రమలు తీసుకొస్తామని గప్పాలు చెప్పిన ప్రకాష్‌రెడ్డి అవి ఎక్కడి వరకు వచ్చాయో చెప్పాలని డిమాండ్ చేశారు. మరో మూడు నెలలు గడిస్తే.. నీ అడ్రస్ కూడా ఉండదని సునీత ఘాటుగా వ్యాఖ్యానించారు.

కాపుతో ఊచలు లెక్కపెట్టిస్తా..

❖ మాజీ మంత్రి కాలవ తీవ్ర హెచ్చరిక...

కణేకల్లు, డిసెంబర్ 26 ప్రభాతవార్త:

తాము అధికారంలోకి వచ్చిన తర్వాత రాయదుర్గం ఎమ్మెల్యే కాపు రామచంద్రారెడ్డి అవినీతి, అక్రమాలపై విచారణ జరిపించి అర్నెళ్లలో అతనితో జైలు ఊచలు లెక్క పెట్టిస్తామని మాజీ మంత్రి, టిడిపి పోలిట్‌బ్యూరో సభ్యులు కాలవ శ్రీనివాసులు హెచ్చరించారు. మంగళవారం ఆయన కణేకల్లు మండలంలోని హనకనహాళ్ గ్రామంలో విలేఖర్లతో మాట్లాడారు. నాలుగున్నరేళ్లలో కాపు అవినీతి, అక్రమ పాలనను చూసి వైసిపి అధిష్టానమే వణికిపోతోందన్నారు. వైసిపి ఎమ్మెల్యేలు 151మందిలో ఎవరికి రానంత అపఖ్యాతి, చెడ్డపేరు కాపునకు వచ్చిందన్నారు. రాయదుర్గంలో మళ్లీ అతనికే టికెట్ కేటాయిస్తే తన చేతిలో ఘోరంగా ఓడిపోతాడనే పక్కా సమాచారం వైసిపి అధిష్టానం వద్ద ఉందన్నారు. తాను పాతికేళ్ల కిందటే ఎంపిగా రాయదుర్గానికి ప్రజాప్రతినిధిగా సేవలు అందించానని కాలవ గుర్తు చేశారు. అప్పట్లో బళ్లారిలో గుమస్తాగా పనిచేసుకుని బతికిన కాపు ఇప్పుడు అధికార మదంతో తనను తూలనాడుతున్నాడని మండిపడ్డారు. తన ఐదేళ్ల పాలనలో ఒక్క అవినీతి కూడా చేయలేదని కాలవ స్పష్టం చేశారు. తాను చేసిన అభివృద్ధి అడుగడుగునా ప్రజలకు కనిపిస్తోందన్నారు. రాయదుర్గానికి ఉపయోగపడే ఒక్క మంచి పనికూడా చేయలేని అసమర్థ, దద్దమ్మ కాపు రామచంద్రారెడ్డి అన్నారు. కణేకల్లు చెరువులో రూ.2కోట్లు అవినీతి ఎక్కడ జరిగిందో దమ్ము ధైర్యం ఉంటే నిరూపించాలని కాలవ సవాల్ విసిరారు. తాను 2024లో ఎమ్మెల్యేగా గెలుస్తానని, అదేవిధంగా కాపు చేసిన అవినీతి, అక్రమాలపై విచారణ చేయించి జైలుకు పంపుతానని హెచ్చరించారు. ఇన్నాళ్ల ఓటమి భయంతో మాట్లాడుతున్న కాపు నేడు టికెట్ రాదన్న బెంగతో మతిస్థిమితం కోల్పోయి ఇష్టమొచ్చినట్లు వాగుతున్నాడన్నారు. ప్రజా సమస్యలపై బాధ్యతాయుతమైన ప్రతిపక్ష నేతగా నిత్యం, నిరంతరం తాను పోరాడుతున్నానన్నారు. కాబట్టే ప్రజల్లో తనకు అపూర్వ స్పందన లభిస్తోందన్నారు. ఎమ్మెల్యే కాపు వెంట వాలంటీర్లు, సచివాలయం సిబ్బంది తప్ప మరెవరూ వెళ్లడం లేదని, ఒకసారి వెనక్కి తిరిగి చూసుకోవాలని హితువు ఫలికారు. అతని దుష్ట పాలనను నాయకులు, ప్రజలు అసహ్యించుకుంటున్నారని ఆయన తెలిపారు. పొరపాటున కాపు నకే టికెట్ వస్తే తాను 50వేల మెజారిటితో గెలుస్తానని కాలవ శ్రీనివాసులు స్పష్టం చేశారు. తాను అధికారంలోకి రాగానే కాపు పాపాల, అక్రమాల చిట్టా మొత్తం బయటపెట్టి, జైలుకు పంపుతానని ఆయన ప్రకటించారు. ఈ కార్యక్రమంలో తెదేపా మండల కన్వీనర్ లాలెప్ప, ఆది, మరియప్ప, ఎంపిటిసి నరేంద్ర, క్లస్టర్ ఇంచార్జిలు ఉప్పర ఆనంద్‌రాజు, మారుతి, రమేష్, చందబాషా, ముజ్జు, మాబుసాబ్ తదితరులు పాల్గొన్నారు.

విలేఖర్లతో మాట్లాడుతున్న మాజీ మంత్రి కాలవ....

ఆడుదాం ఆంధ్ర అందరి ఆట - ఎమ్మెల్యే

సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి, క్రీడాకారులను పరిచయం చేసుకుంటున్న ఎమ్మెల్యేజొన్నలగడ్డ పద్మావతి

శింగనమల, డిసెంబర్ 26 ప్రభాతవార్త

మట్టిలో మాణిక్యాలైన గ్రామీణ క్రీడాకారులను గుర్తించి వారిని జాతీయ అంతర్జాతీయ స్థాయిలో రాణించేలా తీర్చి దిద్దడమే ఆడుదాం ఆంధ్ర లక్ష్యమని ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల మైదానంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఆడుదాం ఆంధ్ర పోటీలను ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈసందర్భంగా క్రీడాకారులు గౌరవ వందనం సమర్పించారు. అనంతరం ఎమ్మెల్యే క్రీడాకారుల ను పరిచయం చేసుకుని వాలీబాల్, కబడ్డీ, కోకో పోటీలను ప్రారంభించారు. కబడ్డీ తానే స్వయం గా ఆడటం విశేషం. అనంతరం ఎమ్మెల్యే మాట్లా డుతూ.. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మో హన్‌రెడ్డి రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టిన ఆడుదాం ఆంధ్ర కార్యక్రమం ద్వారా గ్రామీణ స్థాయిలో వివిధ నైపుణ్యాలు కలిగిన వారిని ఎంపిక చేసి వారిని మండల స్థాయి, నియోజకవర్గస్థాయి, జిల్లా స్థాయి, రాష్ట్రస్థాయి వరకు పోటీలను నిర్వహించడం జరుగుతుందన్నారు. గత పాలకులు విద్యకు, ఆటలకు అధిక ప్రాధాన్తయ ఇవ్వలేదన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి విద్యకు అధికప్రాధాన్యత కల్పిస్తున్నారన్నారు. ఆడుదాం ఆంధ్ర పోటీలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ సందర్భంగా ఆమె క్రీడల్లో ఉత్తమ ప్రతిభను కనరబ్చిన గోవర్ధన్‌రెడ్డి, కార్తిక్‌లను సన్మానించి బహుమతులను అందించారు. అనంతరం మండల కేంద్రంలోని ఆర్టిసి బస్టాండ్ నుంచి పాత మరువ వరకు సిసి రోడ్డు నిర్మాణానికి ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి భూమిపూజ చేశారు.

16 లక్షలతో వైఎస్ఆర్ డిజిటల్ లైబ్రేరీ :

మండల కేంద్రంలోని వైకెపి కార్యాలయం ఆవరణంలో నూతనంగా నిర్మించిన వైఎస్ఆర్ డిజిటల్ లైబ్రేరీ భవనాన్ని ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. వర్క్‌ఫ్రం హోం చేసుకునే ఐటి ఉద్యోగులకు అవసరమైన సౌకర్యాలు, విద్యార్థులకు ఆన్‌లైన్, డిజిటల్ క్లాసులు డిజిటల్ లైబ్రేరీ ద్వారా అందుతాయన్నారు. జగన్ ఒకవైపు సంక్షేమం, మరోవైపు అభివృద్ధితో ముందుకు సాగుతున్నారని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఆర్‌డిఏ పిడి నరసింహారెడ్డి, మండల ప్రత్యేక అధికారి సుధరాణి, ఎపి నాటక అకాడమి చైర్‌పర్సన్ ప్రమీళ, ఎంపిపి యోగేశ్వరి, మార్కెట్‌యార్డు వైస్ చైర్మన్ గీతాబాయి, వైస్ ఎంపిపి విజయ, గ్రామ సర్పంచు నాగమునెమ్మ, సింగిల్ విండో అధ్యక్షులు బొమ్మనశ్రీరామిరెడ్డి, తహశీల్దారు ఈశ్వరమ్మ, ఎంపిడిఓ నిర్మలాకుమారి, ఎంఈఓ నరసింహరాజు, శివప్రసాద్, ఐకెపి ఏపిఎం నారాయణస్వామి, సచివాలయ ఉద్యోగులు, వైఎస్ఆర్‌సిపి నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

కబడ్డీ ఆడుతున్న ఎమ్మెల్యే , సిసి రోడ్డు నిర్మాణానికి భూమి పూజ చేస్తున్న దృశ్యం

క్రీడల్లో ప్రతిభ కనబర్చాలి

- గ్రామీణ యువతను ప్రోత్సహించేందుకే క్రీడా పోటీలు
- గెలుపు ఓటములను సమానంగా స్వీకరించాలి
- జాయింట్ కలెక్టర్ అభిషేక్‌కుమార్, ఎమ్మెల్యే పివి.సిద్దారెడ్డి

క్రీడా పోటీలను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే, జాయింట్ కలెక్టర్

సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే డా.పివి.సిద్దారెడ్డి, క్రికెట్ ఆడుతున్న ఎమ్మెల్యే

కదిరి, డిసెంబర్ 26 ప్రభాతవార్త

క్రీడల్లో ప్రతిభ కనబర్చి స్ఫూర్తిని పెంపొందించుకోవాలని జిల్లా జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్, ఎమ్మెల్యే డా.పివి.సిద్దారెడ్డిలు పేర్కొన్నారు. రాష్ట్రప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఆడుదాం ఆంధ్ర ప్రారంభ కార్యక్రమం మంగళవారం మున్సిపాలిటీలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానంలో ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్ మాట్లాడుతూ.. క్రీడలపట్ల ప్రతి ఒక్కరూ అవగాహణ కలిగి క్రీడా స్ఫూర్తిని పెంపొందించుకోవాలన్నారు. ప్రపంచ స్థాయిలో క్రీడలకు సంబంధించి మన రాష్ట్రానికి అనేక సందర్భాలలో మంచి గుర్తింపు లభించిందన్నారు. గ్రామీణ ప్రాంతాల్లోని యువతను ప్రోత్సహించేందుకు ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి ఆడుదాం ఆంధ్ర కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని తెలిపారు. జిల్లాలోని క్రీడాకారులు ప్రపంచ పటంలో జిల్లాకు మంచి పేరు తెచ్చే విధంగా ర్రకీడల్లో ప్రతిభ కనబర్చాలని కోరారు. క్రీడల వల్ల ఆరోగ్యం పెంపొందించడమే కాకుండా మానసిక ప్రశాంతత లభిస్తుందన్నారు. గెలుపు ఓటములను సమానంగా స్వీకరించాలని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. ఎమ్మెల్యే డాక్టర్ పివి.సిద్దారెడ్డి మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి ప్రతిష్టాత్మకంగా దేశంలో ఏ రాష్ట్రంలో అమలు చేయని విధంగా ఆడుదాం ఆంధ్ర కార్యక్రమాన్ని అమలు చేస్తున్నారని తెలిపారు. క్రీడాకారుల్లో దాగి ఉన్న నైపుణ్యాన్ని వెలికి తీసేందుకే క్రీడాపోటీలను నిర్వహిస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమానికి బ్రాండ్ అంబాసిడర్‌గా విచ్చేసిన ప్రముఖ ఇంటర్‌నేషనల్ బాస్కెట్‌బాల్ క్రీడాకారులు శ్రీకాంత్‌రెడ్డి, ప్రముఖ ఒలంపిక్ హాకీ క్రీడాకారిని రజినిలు మాట్లాడుతూ.. గ్రామీణ ప్రాంతాల నుంచి ప్రభుత్వ పాఠశాలలో విద్యాభ్యాసం చేసి క్రీడలపట్ల ప్రతిభ కనబర్చి ప్రభుత్వ ప్రోత్సాహకాలతో క్రీడా రంగంలో ఎదుగుతూ దేశానికి, రాష్ట్రానికి కీర్తి ప్రతిష్టలు తెచ్చేందుకు కృషి చేశామన్నారు. ముఖ్యమంత్రి ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఆడుదాం ఆంధ్ర క్రీడా పోటీల ద్వారా గ్రామీణ ప్రాంతాల్లోని యువతకు క్రీడా స్ఫూర్తిని నింపడానికే ఈ కార్యక్రమం అమలు చేస్తున్నారని తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే డాక్టర్ పివి.సిద్దారెడ్డి, జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్‌లు కాసేపు క్రికెట్ ఆడి క్రీడా కారులను ఉత్తేజ పరిచారు. అంతకు ముందు క్రీడా కారులను పరిచయ కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఆర్డిఓ వంశీకృష్ణ, మున్సిపల్ కమిషనర్ శ్రీహరిబాబు, జిల్లా వ్యవసాయ అధికారి సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

గరిటెతో ప్లేట్లు కొడుతూ అంగన్‌వాడీల నిరసన

కళ్యాణదుర్గం టౌన్, డిసెంబర్ 26 ప్రభాతవార్త

గరిటెలతో ప్లేట్లపై కొడుతూ నిరసన వ్యక్తం చేస్తున్న అంగన్‌వాడీ కార్యకర్తలు

అంగన్‌వాడీ ఉద్యోగులు చేపడుతున్న సమ్మె 15వ రోజుకు చేరింది. మంగళవారం కళ్యాణదుర్గం పట్టణంలోని తహశీల్దార్ కార్యాలయం ముందు చేపడుతున్న ఈ నిరసనలో పలువురు చిన్నారులు అంగన్‌వాడీ ఉద్యోగులకు మద్దతుగా గరిటెలతో ప్లేట్లు కొడుతూ తమ సంఘీభావాన్ని వ్యక్తం చేశారు. అంగన్‌వాడీ ఉద్యోగులు కూడా నల్ల బ్యాడ్జీలు ధరించి గరిటెలతో ప్లేట్లు వాయిస్తూ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున అంగన్‌వాడీ టీచర్లు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ప్రారంభమైన ఆడుదాం ఆంధ్ర క్రీడలు

కళ్యాణదుర్గం టౌన్, డిసెంబర్ 26 ప్రభాతవార్త

మాట్లాడుతున్న రాణి సుస్మిత

రాష్ట్రప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేయతలపెట్టిన ఆడుదాం ఆంధ్ర పోటీలు అట్టహాసంగా ప్రారంభమయ్యాయి. కళ్యాణదుర్గం రెవెన్యూ డివిజన్ ఆఫీసర్ రాణి సుస్మిత ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి రాణి సుస్మిత అధ్యక్షత వహించి ప్రారంభపు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కళ్యాణదుర్గం మున్సిపాలిటీ కమిషనర్ వేంకటేశ్వర్లు, ఇన్‌చార్జ్ ఎంపీడీఓ బాలాజీ, ఎంఈఓ బాబు, ఎంపిపి మారుతమ్మ, శ్రీనివాసులు, కళ్యాణదుర్గం టౌన్ ప్రెసిడెంట్ వైఎస్ఆర్‌సిపి మున్సిపల్ వైస్ చైర్మన్ జయం ఫణీంద్ర, తిరుమల వెంకటేష్, వైఎస్ఆర్‌సిపి నాయకులు లక్ష్మన్న కౌన్సిలర్, అర్చన కౌన్సిలర్, అంజి సచివాలయ కన్వీనర్, చాపిరి హాజరయ్యారు. కళ్యాణదుర్గం మండలంలో పని చేస్తున్న వ్యాయామ ఉపాధ్యాయులు, ర ఆజగోపాల్, మురళీ సురేష్, శివమ్మ పార్వతి, రవల్లిక, రూప, రమేష్, మద్దిలేటిలు పాల్గొన్నారు. ఆర్డిఓ రాణి సుస్మిత పతాకావిష్కరణ చేశారు. తర్వాత ఆడుదాం ఆంధ్ర ప్రతిజ్ఞను కోఆర్డినేటర్ కిరణ్ చౌదరి చేయించారు. వాలీబాల్ ఆటను ఆర్డిఓ ప్రారంభించారు. షెడ్యూల్ ప్రకారం ఉ న్నటువంటి క్రికెట్, వాలీబాల్, కోకో, షటిల్ క్రీడలను నిర్వహించామని నియోజకవర్గపు కోఆర్డినేటర్ తెలియజేశారు.

ఆడుదాం ఆంధ్ర ఆటలు ప్రారంభం

శెట్టూరు, డిసెంబర్ 26 ప్రభాతవార్త

కార్యక్రమం ఉద్దేశించి మాట్లాడుతున్న తిమ్మరాజు

ముఖ్యమంత్రి ప్రవేశ పెట్టిన ఆడుదాం ఆంధ్ర కార్యక్రమం మంత్రి ఉషాశ్రీ చరణ్ ఆశీస్సుల తో శెట్టూరు మ ండలం పెరుగుపాళ్యం పంచాయితీలో హైస్కూల్‌లో జిల్లా సేవాదల్ అధ్యక్షులు శెట్టూరు జెసిఎస్ కన్వీనర్ తీన్మార్ సర్పంచు పెరుగు తిమ్మరాజు ఆటలో భాగంగా రకెట్ ఆడి ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ఈ కార్యక్రమం నైపుణ్యం ఉన్నవారికి ప్రోత్సాహం, ఆరోగ్యంగా ఉండేందుకు సహాయపడుతుంది అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసిలు, సచివాలయం కన్వీనర్లు, గృహసారథులు, వాలెంటీర్లు, హై స్కూల్ స్టాఫ్, పిఇటి, వైఎస్ఆర్ పార్టీ నాయకులు, కార్యకర్తలు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

ఆడుదాం ఆంధ్రా కార్యక్రమంను ప్రారంభించిన జడ్‌పిటిసి,ఎంపిపి

బ్రహ్మసముద్రం డిశంబర్ 26 ప్రభాతవార్త,

ఆడుదాం ఆంధ్రా కార్యక్రమం దృశ్యం

మండల కేంద్రంలో ఆడుదాం ఆంధ్రా కార్యక్రమంను జడ్‌పిటిసి ప్రభావతి,ఎంపిపి కంభం చంద్రశేఖర్‌రెడి ,ఎంపిడీఓ దాసానాయక్,సర్పంచ్ పూజ,ఈఓఆర్‌డి వెంకట్ నాయుడు,ఎంఈఓ ఓబుళపతి,క్రిష్ణానాయక్, జిల్లా ఏడిసీసి బ్యాంక్ డైరెక్టర్ రామాంజినేయులు తదితరులు ఆడుదాం ఆంధ్రా కార్యక్రమంను ప్రారంబించారు.ఈ కార్యక్రమంకు ముఖ్య అథిధిగా ఏపీడి రమేష్‌నాయక్ పాల్గొన్నారు ఈకార్యక్రమంలో ఎంపిపి మాట్లాడుతూ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కార్యక్రమంను యువత సద్దినియోగం చేసుకొని క్రిడల వలన మానసిక ఉల్లాసం పొంపొందించుకోవడమే కాకుండా భహుమతులు పొందవచ్చని అన్నారు.మండంలోని వేపులపర్తి గ్రామంలో కన్వినర్ బసవ రాజు ఆధ్వర్యంలో నాయకులతో కలిసి కార్యక్రమంను ప్రారంభించారు. మండలంలోని యస్ కొండాపురంలో సర్పంచ్ మల్లెల వనిత ఆడుదాం ఆంధ్రా అటలను ప్రారంభించారు,మండల వ్యాప్తంగా అన్ని పంచాయితీలలో సర్పంచ్ అద్యక్షతన పంఛాయితీ కార్యదర్శులు ఆడుదాం ఆంధ్రా ఆటలు కార్యక్రమంను ప్రారంభించారు.

మహిళలు మహాశక్తి సూపర్‌సిక్స్ పథకాలతో ఆర్థికంగా ఎదుగుతారు-ఉన్నం వరలక్ష్మి

బ్రహ్మసముద్రం డిశంబర్ 26 ప్రభాతవార్త,

చీరలు పంచుతూ సూపర్‌సిక్స్ పథకాలను వివరిస్తున్న దృశ్యం

మహిళలు మహాశక్తి సూపర్‌సిక్స్ పథకాల తో ఆర్థికంగా ఎదుగుతారని ఉన్నం వరలక్ష్మి అన్నారు.మండంలోని పడమటి కోడిపల్లి పంచాయితీలోని పోబ్బర్లపల్లి గ్రామంలో బాబుష్యూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంను తెదేపా ఉపాధ్యక్షుడు,మాజి ఎంయల్ఎ ఉన్నం హనుమంతరాయచౌదరి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో యువనేత మారుతీచౌదరి సతీమణి ఉన్నం వరలక్ష్మి ప్రతి ఇంటికి తిరుగుతూ అడపడుచులకు చీర,పసుపు,కుంకుమతో ఆడపడుచులకు చంద్రబాబునాయుడు మహిళల కోసం ప్రవేశపెట్టిన మహాశక్తి సూపర్ సిక్స్ పథకాలను ప్రజలకు వివరించి 2024లో రాబోవే ఎన్నికల్లో తెలుగు దేశంపార్టీని అత్యదిక మెజారిటీతో గెలిపించాలని ప్రచారం చేశారు. గ్రామాలలో సరైన రోడ్లువేయలేని వైసీపి ప్రభుత్వం ప్రజలకు మంచిచేసిందని చెప్పుకొంటూ తిరుగుతుందని అన్నారు.అభివృద్ధి జరగాలంటే తెలుగుదేశం చంద్రబాబునాయుడుతోనే సాధ్యం అని ప్రజలకు వివరించారు.ఈ కార్యక్రమంలో మాజీ మండల పార్టీఅధ్యక్షులు విరుపాక్షిరెడ్డి,కన్నేపల్లి రాజశేకర్‌గౌడ్, దండు నత్యనారాయణ, తిమ్మప్పచౌతరి, సుబాన్,చిత్తప్ప, బసవేశ్వరగౌడ్, కళ్యాణదుర్గం ముక్యనాయకులు తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

ఖాళీ ప్లేట్లు, గెరిటలతో అంగన్వాడీల నిరసన...

రాయదుర్గం రూరల్, డిసెంబర్ 26 ప్రభాతవార్త:

నిరసన తెలుపుతున్న ఆంగన్వాడీలు...

తమ డిమాండ్లను పరిష్కరించాలంటూ రాయదుర్గం పట్టణంలో మంగళవారం అంగన్వాడీ కార్యకర్తలు, ఆయాలు ఖాళీ ప్లేట్లు, గెరిటలతో కొట్టు కొంటు సమ్మె నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జీతాలు పెంచాలని, గ్రృటుటి మరిన్ని సమస్యలపై 15రోజులుగా నిరవధిక సమ్మె నిర్వహిస్తున్న ప్రభుత్వం ఏమాత్రం తమకు ఏమి పట్టనట్టు తమకు ఏమి కనబడనట్టు దున్నపోతు మీద వర్షం కురిసినట్టు వ్యవహరిస్తుందని రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి కళ్లు, చెవులు మూసుకుపోయాయని, ప్లెట్లు గెరటాలతో మోగించే శద్దముకైనా అవి తెరుచుకొని మా సమ్మెపట్ల శ్రద్ధ వహించి పరిష్కరిస్తారని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు, ఆయాలు తదితరులు పాల్గొన్నారు.

అసెంబ్లీ సాక్షిగా ముఖ్యమంత్రి మున్సిపల్ కార్మికులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలి.. సిఐటియు

రాయదుర్గం, డిసెంబర్ 26 ప్రభాతవార్త:

మున్సిపల్ కార్మికుల సమ్మెలో మాట్లాడుతున్న సిపిఎం నాయకులు...

రాష్ట్ర వ్యాప్తంగా మున్సిపాలిటిలలో పనిచేస్తున్న ఔట్సోర్సింగ్ పారిశుద్ధ్య కార్మికులకు అసెంబ్లీ సాక్షిగా ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ఇచ్చిన హామీలను అమలు చేయాలని సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి బి. మల్లిన్లకార్జున డిమాండ్ చేశారు. మంగళవారం మున్సిపల్ కార్మికులు రాష్ట్ర వ్యాప్తంగా తలపెట్టిన నిరవధిక సమ్మె మొదటి రోజులో భాగంగా పట్టణంలోని ఔట్సోర్సింగ్ పారిశుద్ధ్య కార్మికులు మరియు ఇంజనీరింగ్ కార్మికులతో స్థానిక వినాయక కూడలి నుండి పాత మున్సిపల్ కార్యాలయం వరకు తమ సమస్యలను పరిష్కరించాలంటూ నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించి మున్సిపల్ కార్యాలయం వద్ద ఏర్పాటుచేసిన శిబిరంలో బైఠాయించారు. అనంతరం మల్లికార్జున మాట్లాడుతూ ప్రతిపక్ష నేత హోదాలో ఉన్న జగన్‌మోహన్‌రెడ్డి మున్సిపల్ కార్మికులకు వైయస్ఆర్ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన ఆరు నెలల్లోనే కాంట్రాక్ట్ అవుట్సోర్సింగ్ కార్మికులను పర్మినెంట్ చేస్తామని హామీ ఇచ్చారని, ముఖ్యమంత్రి హోదాలో ఉన్నప్పుడు పారిశుద్ధ కార్మికులు చేసే పనులు ఎవరు చేయలేరని వారు చేసే పనులకు లక్ష రూపాయలు జీతం ఇచ్చిన తక్కువేనని చెప్పిన ముక్యమంత్రి అధికారంలోకి వచ్చి నాలుగున్నర సంవత్సరాలు కావస్తున్న మున్సిపల్ కార్మికులకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించడం బాధాకరమని తెలిపారు. ఇప్పటి వరకు మున్సిపల్ కార్మికులకు ముఖ్యమంత్రి ఇచ్చిన హామీల్లో ఒక్కటంటే ఒక్క హామీ కూడా అమలు చేయలేదని మండిపడ్డారు. ఇప్పటికైనా రాష్ట్ర ముఖ్యమంత్రి స్పందించి మున్సిపల్ కార్మికులకు ఇచ్చిన హామీలను అమలు చేసేందుకు చోరువ చూపాలని, అదే విధంగా మున్సిపల్ పారిశుద్ధ్య, ఇంజనీరింగ్ కార్మికులను రెగ్యులర్ చేయాలని, సమాన పనికి సమాన వేతనం చెలిలనంచాలని, ఇంజనీరింగ్ కార్మికులకు స్కిల్డ్ సెమిస్కిల్డ్ వేతనాలను ఇవ్వాలని, రిస్క్ అలవెన్స్ హెల్త్ అలవెన్స్ మంజూరు చేయాలని, ప్రభుత్వ సంక్షేమ పథకాలను వర్తింపచేయాలని, కార్మికులకు ఇల్లు ఇల్లా స్థలాలను మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం తక్షణమే ఈ డిమాండ్లను సానుకూలంగా పరిష్కరించాలని, లేనని పక్షంలో మున్సిపల్ కార్మికులు చేస్తున్న ఈ ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. మున్సిపల్ కార్మికులు చేస్తున్న సమ్మెకు సిపిఎం సీనియర్ నాయకులు ఎన్. నాగరాజు మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు తిప్పేస్వామి, మల్లేష్, రాము, తిప్పేరుద్ర, శీన, నరసింహులు, ఆదిలక్ష్మి, సిద్ద మరియు పారిశుద్ధ్య, ఇంజనీరింగ్ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

చదువుతోపాటు క్రీడల్లో రాణించాలి.....

బొమ్మనహాళ్, డిసెంబర్ 26 ప్రభాతవార్త:

క్రీడలను ప్రారంబిస్తున్న నాయకులు...

విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణించాలనే ఉద్దేశంతో రాష్ట్ర ముఖ్య మంత్రి వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆడుదాం ఆంధ్ర కార్యక్రమం చేపట్టారని, ఈ కార్యక్రమాన్ని క్రీడాకారులు సద్వినియోగం చేసుకోవాలని నేమకల్లు సర్పంచ్ పరమేశ్వర పేర్కొన్నారు. మంగళవారం నేమకల్లు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణంలో ఆడుదాం ఆంధ్ర కార్యక్రమాన్ని ప్రారంబించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ క్రీడాకారులను ప్రోత్సహించడానికి ఆడుదాం ఆంధ్ర కార్యక్రమంలో వాలీబాల్, బ్యాట్మింటన్, కబడ్డి, కోకో, క్రికెట్ తదితర పోటీలను నిర్వహించారన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి చిక్కన్న, ఉప సర్పంచ్ తిమ్మప్ప, ఉపాధ్యాయులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

ఆడుదాం ఆంధ్ర ప్రారంభించిన సర్పంచు సాలీబాయి

బెలుగుప్ప, డిసెంబర్ 26 ప్రభాతవార్త

రిబ్బన్ కట్ చేస్తున్న సర్పంచు సాలీబాయి

మండల వ్యాప్తంగా ఉన్న వివిధ క్రీడా మైదానాలలో మన రాష్ట్రప్రభుత్వం సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ఆడుదాం ఆంధ్ర కార్యక్రమాన్ని ప్రజా ప్రతినిధులు, అధికారులు, సర్పంచు సాలీబాయి ప్రారంభించారు. అధికారులు, నాయకులు మాట్లాడుతూ.. గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న ప్రతిభావంతులను వెలికి తీయడానికి ఆడుదాం ఆంధ్ర ఒక చక్కని కార్యక్రమం అని, దానితోపాటు క్రీడల వల్ల శారీరక వ్యాయామం, మానసిక ఉల్లాసం ఏర్పడుతుందని, ఈక్రీడల్లో మంచి ప్రతిభ కనబర్చిన వారికి వివిధ స్థాయిల్లో దాటుకుని మన ముఖ్యమంత్రి చేతులు మీదుగా అవార్డులు అందించడం జరుగుతుందని తెలిపారు. అందులో భాగంగా మండల స్థాయి నుంచి నియోజకవర్గం, రాష్ట్రస్థాయి వరకు ఫిబ్రవరి 10వ తేదీ వరకు ఆడుదాం ఆంధ్ర కార్యక్రమాలు ఉంటాయని తెలిపారు. ప్రతి క్రీడా కారుడు కూడా స్ఫూర్తితో ప్రదర్శిస్తే పోటీ తత్వంలో ఆటలు ఆడాలని అన్నారు. సాలీబాయి ముఖ్య అతిథిగా పాల్గొని జాతీయ జెండా ఎగురవేసి జాతీయ గీతాన్ని పాడి ఆడుదాం ఆంధ్ర రిబ్బన్‌ను కట్ చేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మండల అభివృద్ధి అధికారి రామచంద్ర, ఎంఈఓ మల్లారెడ్డి, ఈఆర్‌డిఓ మాధవరెడ్డి, సింగిల్ విండో ప్రెసిడెంట్ శివలింగప్ప, వైస్ సర్పంచు పతన్న, స్పెషల్ ఆఫీసర్ పల్లె రఘునాథరెడ్డి, డ్రిల్ టీచర్ రాజశేఖర్, వాలెంటీర్లు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కురుబ సంఘం రాష్ట్రకార్యదర్శిగా పాటిల్ శ్రీ నివాసులు

బెలుగుప్ప, డిసెంబర్ 26 ప్రభాతవార్త

పాటిల్ శ్రీనివాసులుకి నియామక పత్రం అందజేస్తున్న దృశ్యం

మండలకేంద్రంలో బెలుగుప్పకు చెందిన పాటిల్ శ్రీ నివాసులు కురుబ సంఘం రాష్ట్ర కార్యదర్శిగా మంగళవారం కనకదాసు విగ్రహంలో ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా పాటిల్ శ్రీనివాసులు మాట్లాడుతూ.. నామీద కురవలు పెట్టుకన్న అభిమానంతో నన్ను ఎన్నుకోవడంతో కురువలకు నన్ను ఎన్నుకోవడం సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో బోరంపల్లి రామాంజినేయులు, కురువలు, సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా నీలకంఠేశ్వరడి రథోత్సవం

డి.హిరేహాళ్ డిసెంబరు 26 ప్రభాతవార్త

భక్తుల కోలాహలం మధ్య కదులుతున్న స్వామివారి తేరు

మండల కేంద్రంలో వెలసిన నీలకంఠేశ్వరస్వామి రథోత్సవం మంగళవారం వైభవంగా జరిగింది. సాంప్రాయబద్ధంగ కార్తీక మాసం సందర్భంగా డిసెంబరు చివరిలో ఆనవాయితీగా స్వామివారి ఉత్సవాలు ఆలయ కమిటీ, భక్తమండలి సభ్యులు నిర్వహిస్తారు. ఈ నేపథ్యంలో అర్చకులు వేకువజామునే స్వామివారి విగ్రహాన్ని శుభ్రపరచి ప్రత్యేకంగా అలంకరించి సుప్రబాతసేవతో కార్యక్రమాలు ప్రారంభించారు. అనంతరం రుద్రాభిషేకం, పుష్పాభిషేకం, కుంమార్చన, మహామంగళారుతి అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు పంచారు. సాయంకాలం ఆనవాయతీగా స్వామివారి తేరును ఆలయ ప్రంగణం నుండి భక్తుల కోలాహాం మధ్య పురవీధుల గుండ తేరు కదిలింది. స్వామివారి ఉత్సవాల్లో జిల్లాలోని పలు ప్రాంతాల నుండి సరిహద్దున ఉన్న కర్నాటక ప్రాంతాల నుండి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని భక్తి శ్రద్ధలతో స్వామివారికి ప్రత్యేక పూజలు చేయించి మొక్కులు తీర్చుకున్నారు. ఈ ఉత్సవాల్లో హెచ్.ఆర్.జి.రాములు, ఎమ్మెల్యే కాపు రామచంద్రారెడ్డి, వైకాపా శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

రైతుల అభివృద్ధే పి.ఎం. ధ్యేయం

డి.హిరేహాళ్ డిసెంబరు 26 ప్రభాతవార్త

సమావేశంలో మాట్లాడుతున్న జింక వసుందర

దేశంలోని అన్నదాలు అభివృద్ధి చెందితేనే దేశం అభివృద్ధి చెందుతుందన్న ధ్యేయంతో ప్రధాని నరేంద్రమోడి రైతుకు పెద్దపీట వేశారని రాష్ట్ర బీజేపీ కార్యవర్గ సభ్యులు జింక వసుందర పిలుపునిచ్చారు. మంగళవారం డి.హిరేహాళ్ మండలం జాజరకల్లు గ్రామంలో ఈఓఆర్డీ నాగభూషణ ఆధ్వర్యంలో నిర్వహించిన వికసిత్ భారత్ సంకల్పయాత్ర కార్యక్రమంలో పాల్గొని కేంద్ర ప్రభుత్వం ఆయా వర్గాలకు అమలు పరుస్తున్న సంక్షేమ పథకాల గురించి వివరించారు. బీజేపీ ప్రభుత్వం రైతులకు పి.ఎం.కిసాన్ పథకం ద్వార పెట్టుబడి ఆర్థిక సాయం, సబ్సిడీతో రసాయనిక ఎరువులు, రైతు సంఘాల అభివృద్ధికి చేయూత, ప్రజల ఆరోగ్య పరిక్షణకు బీమా పథకం లాంటి ఎన్నో పథకాలు అమలు పరచారని ప్రజలు వీటిని సద్వినియోగం చేసుకుని లబ్ది పొందాలని ఆమె తెలిపి సంకల్పయాత్ర క్యాలెండర్లను ఆవిష్కరించారు. ఇందులో వైద్యాధికారి నాజనీన్, ఏఓ కిషోర్‌కిమార్‌రెడ్డి, ఉపాధి పథకం ఏపీఓ రామకృష్ణ వారి శాఖల ద్వారా కేంద్ర ప్రభుత్వం అమలు పరుస్తున్న పథకాల గురించి ప్రజలకు వివరించారు.

ఆర్భాంటంగా ఆడుదాం-ఆంధ్ర

డి.హిరేహాళ్ డిసెంబరు 26 ప్రభాతవార్త

ఆడుదాం ఆంధ్ర ప్రారంభ కార్యక్రమంలో అధికారులు, నాయకులు

మండలంలో ఆడుదాం-ఆంధ్ర ఆటల కార్యక్రమంను అధికారులు, అధికారపార్టీ నాయకులు మంగళవారం ఆర్భాటంగా ప్రారంభించారు. ప్రత్యేకాధికారి నాగభూషణం ఎంపీపీ పవిత్ర, జెడ్పీటీసీ హసీనాబాను, ఎంపీడీఓ భాస్కర్‌బాబు, డి.టి.బసవకుమార్,పరిపాలనాధికారి బలరాంరావు, వైకాపా మండల కన్వీనర్ వన్నూరుస్వామిలతో కలసి వివిధ రకాల ఆటలను ప్రారంభించారు. మండల పరిధిలోని డి.హిరేహాళ్, ఓబుళాపురం, హెచ్.సిద్దాపురం, పులకుర్తి, గొడిసెలపల్లి, మడేనహళ్ళి, చేర్లోపల్లి తదితర సెకరెట్రిఏట్‌లలో జండ ఎగరవేసి ఆగాళ్ళను క్రీడామైదానాల్లోకి పంపారు. ప్రధానంగ క్రికెట్, కబడీ, వాలీబాల్, కోకో తదితర ఆలను ప్రారంభించిడం జరిగిందని ఈ క్రీడలతో గ్రామీణ ప్రాంతాల యువకుల్లో దాగివున్న క్రీడా నైపుణ్యాన్ని వెలికితీసి వారి దేహదారుడ్యాన్ని పెంపొందించాలన్న సదుద్దేశంతో మన సి.ఎం.జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్య ఉద్దేశమని ప్రత్యేకాధికారి తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచిలు లక్ష్మి, లీలావతి, రాళ్ళ రామలక్ష్మి, శ్రీనివాసులురెడ్డి, మల్లికార్జున, రుద్రేష్, పరమేశ్వర్, మర్కెయార్డ్ చైర్మెన్ బోజరాజునాయక్, వైకాపా జిల్లా ఉపాధ్యక్షులు రాళ్ళ తిమ్మారెడ్డి, మైనార్టీ నాయకుడు రహంతుల్ల, నాయకులు సింగాడి జగదీష్, ఎస్.హెచ్.ఆర్, సురేషియాదవ్, సింగాడి మంజునాథ్, నల్లబండ్ల వండ్రప్ప, నాగయ్య, గోవర్ధన తదతరులు పాల్గొన్నారు.

ఓటర్లకు ఈవీఎంలపై అవగాహన

డి.హిరేహాళ్ డిసెంబరు 26 ప్రభాతవార్త

ఈవీఎం వినయోగంపై ఓటరుకు అవగాహన కల్పిస్తున్న డి.టి.

డి.హిరేహాళ్ మండల రెవెన్యూ కార్యాలయం ఆవరణలో డిప్యూటి తహశిల్దారు బసవకుమార్ మంగళవారం ఈవీఎంలపై వినియోగంపై ఓటర్లకు అవగాహన కల్పించారు. మరో మూడు నెలల్లో రానున్న ఎన్నికలను దృష్ట్య మండల పరిధిలోని ఓటర్లు ఈవీఎంల ద్వారా తమ ఓటు హక్కును ఎలా వేయాలన్న విషయాలను ఆయన వివరించారు. ఆయన విఆర్ఓలు, విఆర్ఏలు ఇతర రెవెన్యూ సిబ్బందితో కలసి ఈ కార్యక్రమం నిర్వహించి డి.హిరేహాళ్, లింగంనహళ్ళి, మలపనగుడి, నాగలాపురం, మడేనహళ్ళి తదితర గ్రామాల ఓటర్లకు ఈవీఎంల వడకంపై అవగాహన కల్పించారు. ఎన్నికలు సమీపించేదాకా ఈ అవగాహన కార్యక్రమం కొనసాగుతుందని ఓటర్లు తమ ఓటహక్కు వినియోగంపై చైతన్యం తేవడానికే ఈ కార్యక్రమం కొనసాగుతుందని డి.టి.తెలిపారు.

క్రీడల వైపు యువత మొగ్గు చూపాలి

- డిటి రాంభూపాల్‌రెడ్డి

గుడిబండ, డిసెంబర్ 26 ప్రభాతవార్త

ఆడుదాం ఆంధ్ర కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న డిటి, సర్పంచులు

మండలంలో ఆడుదాం ఆంధ్ర కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గుడిబండ భూ సర్వే డిప్యూటీ తహశీల్దారు రామ్‌భూపాల్‌రెడ్డి, ముత్తుకూరు సర్పంచు జగదాంబ కిష్టప్ప, రాళ్లపల్లి సర్పంచు లక్ష్మినారాయణ ఆధ్వర్యంలో ఆడుదాం ఆంధ్ర కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. యువత క్రీడలవైపు మొగ్గు చూపాలని, క్రీడలతోనే శ్ఠారీరక, మానసిక ఉ ల్లాసాన్ని ఉత్సాహాన్ని కలిగిసు్తందని అన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శి హరీష్, సచివాలయ సిబ్బంది ఈశ్వర్, అశ్విని, అలివేలమ్మ, యువకులు దర్శన్, వీరక్యాతప్ప తదితరులు పాల్గొన్నారు.

జనవరి 2న రానున్న మంత్రి పెద్దిరెడ్డి

-మండలానికి రెండు రోజులు సమీక్షలు

హిందూపురం, డిసెంబర్ 26 ప్రభాతవార్త

వైసిపి రాయలసీమ రీజినల్ కో ఆర్డినేటర్, విద్యుత్‌శాఖామంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి జనవరి 2వతేదీన హిందూపురం పర్యటనకు రానున్నట్లు ఆ పార్టీవర్గాలు తెలిపాయి. 2,3తేదీల్లో హిందూపురం రూరల్ మండల పంచాయతీలవారిగా సమీక్ష, 4,8న లేపాక్షిమండలం, 9,10 తేదీల్లో చిలమత్తూరు మండలంలో సమీక్షలు వుంటాయని వెల్లడించారు. హిందూపురం టౌన్ సమీక్ష నిర్వహణ ఎప్పుడు అనేది ఇంకా ఖరారు కావాల్సి వుంది.

ఆడుదాం ఆంధ్ర ఆటల పోటీలు ప్రారంభం

లేపాక్షి, డిసెంబర్ 26 ప్రభాతవార్త

ఆడుదాం ఆంధ్ర కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న దృశ్యం

మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలతో పాటు పలు పాఠశాలల్లో ఆడుదాం ఆంధ్ర కార్య క్రమాలు మంగళవారం ప్రారంభమయ్యాయి. ఇందులో భాగంగా మండల పరిదిలోని చోళసముద్రం ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు సుధామణి ఆధ్వర్యంలో మండల కన్వీనర్ నారాయణస్వామి, జెడ్‌పిటిసి బాణాల శ్రీనివాసరెడ్డి, ఎంపిడిఒ నరసింహనాయుడు, ఇఒఆర్‌డి శివన్నలు ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ ఆడుదాం ఆంధ్ర కార్యక్రమం గ్రామీణ విద్యార్థుల్లో క్రీడా ప్రతిభను వెలికి తీసేందుకు చాలా ఉపయోగపడుతుందన్నారు. అదేవిధంగా మండల స్థాయి, తాలూకా స్థాయికి తాలూకా నుండి జిల్లా స్థాయి నుండి రాష్ట్రస్థాయికి క్రీడాకారులను పంపడం జరుగుతుందన్నారు. రాష్ట్రస్థాయిలో ఎంపికైన వారికి జాతీయ క్రీడాపోటీల్లో స్థానం కల్పిస్తున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి నాగేంద్ర, సర్పంచు నందిని, ఉపసర్పంచు చంద్రాలు, అదేవిధంగా మండల పరిధిలోని సిరివరం, పులమతి, ఓరియంటల్ ఉన్నత పాఠశాల, వివేకానంద ఉన్నత పాఠశాల, కొండూరు ఉన్నత పాఠశాలలో ఆడుదాం ఆంధ్ర కార్యక్రమం ప్రారంభమైంది.

బయన్నపల్లి కల్వర్టును పరిశీలించిన కన్వీనర్

లేపాక్షి, డిసెంబర్ 26 ప్రభాతవార్త

బయన్నపల్లి కల్వర్టును పరిశీలిస్తున్న మండల కన్వీనర్

మండల పరిధిలోని కంచిసముద్రం రహదారి నుండి బయన్నపల్లికి వెళ్లే రహదారిలో నిర్మిస్తున్న కల్వర్టు పనులను మండల వైసిపి కన్వీనర్ నారాయణ స్వామి, లేపాక్షి సర్పంచు ఆదినారాయణలు మంగళవారం పరిశీలించారు. రెండేళ్ల క్రితం వచ్చిన వర్షాలకు కల్వర్టు పూర్తిగా కొట్టుకపోయింది. దీంతో బయన్నపల్లికి వెళ్లే రహదారి పూర్తిగా మూసుకపోయింది. ఇటీవల కల్వర్టు పనులను ప్రారంభించారు. దాదాపు 90 శాతం కల్వర్టు పనులు, పూర్తయినట్లు కన్వీనర్ పేర్కొ

కూడేరుకు చేరిన అయోధ్య సీతారాముల అక్షింతలు

- భీరీ ఊరేగింపుగా భజన బృందముల వారిచే - జై శ్రీరామ్ జైజై శ్రీరామ్ అంటూ ఉత్సాహంగా భజన పాటలతో ఊరేగింపు

అయోధ్య సీతారాముల అక్షింతలు ఊరేగింపుగా తీసుకెళ్తున్న దృశ్యం

ఆలయానికి చేర్చిన అక్షింతలు

కూడేరు, డిసెంబర్ 26 ప్రభాతవార్త

స్థానిక మండల కేంద్రంలోని కూడేరు జాతీయ రహదారి పక్కన పెద్దమ్మ దేవాలయం నుంచి గ్రామ పురవీధుల గుండా భక్తి శ్రద్ధలతో అ యోధ్య రాముని చిత్రపటమును ఊరేగిస్తూ భజన పాటలతో స్వామి వారి అక్షింతలు మండ లంలోని అన్ని గ్రామాలకు ప్రతి ఇంటికి అయోధ్య రాముని అక్షింతలు అందజేస్తున్నట్లు విశ్వహిందూ పరిషత్ నాయకులు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. అయోధ్య నుంచి శ్రీరాముని అక్షింతలు మన కూడేరు మండలంముకు మండల వ్యాప్తంగా అన్ని గ్రామాలకు పంపిణీ చేయడం కొరకు అయోధ్య ఆలయ కమిటీ వారు పంపిణీ చేయడం జరిగింది. మనస్పూ ర్తిగా ఆహ్వానించి శ్రీరామ్ అక్షింతలను స్థానిక మండల కేంద్రంలోని కూడేరు కోదండ రామాలయానికి తీసుకొని భక్తి శ్రద్ధలతో తీసుకురావడం జరిగిందని, కావున కూడేరు గ్రామ ప్రజలు మండల స్థాయిలో ఉన్న అన్ని గ్రామాల ఆలయ పూజారులు కూడేరు కోదండ రామాలయంలో అయోధ్య రాముని అక్షింతలు తీసుకెళ్లి ప్రతి గ్రామంలోనూ ప్రతి గడపగడపకు అంద జేయాలని విశ్వహిందూ పరిషత్ నాయకులు సుదర్శన్‌రెడ్డి, రఘునాథరెడ్డి, విజయ్‌కుమార్, కూడేరు సంగమేశ్వరస్వామి ఆలయ కమిటీ చైర్మన్ రామ్‌దు ర్గం కిష్టప్ప, బాజాపా నాయకులు ఉరవకొండ నియోజకవర్గం ఇన్‌చార్జ్ కొనకొండ్ల రాజేష్, జన జాగృతి స్కూల్ కరస్పాండెంట్ పురుషోత్తం, భజన బృందం, నారాయణస్వామి, ఎడమల శివరావు, పూలకుంట ఈశ్వరయ్య, అయ్యప్ప గురుస్వామి ఎర్రిస్వామి, మెకానిక్ శివ, భజన సంఘప్ప, కుమ్మర శీనా, లక్ష్మిదేవి, వన్నూరక్క, మలోలమ్మ, పార్వతి, రాము, నారాయణపురం రామా ంజినేయులు, రాజశేఖర్, వెంకటేష్‌నాయక్, ధనుంజయ, వివిధ గ్రామాలకు చెందిన భక్తులు రాజకీ య పార్టీలకతీతంగా హిందు మత పెద్దలు అయ్యప్ప స్వామి శివమాలను ధరించిన భక్తులు పెద్ద ఎత్తున మండల ప్రజలు పాల్గొన్నారు.

క్రీడాలతో మానసిక ఒత్తిడినీ దూరం చేయవచ్చు - ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి

ఆడుదాం ఆంధ్ర పోటీలను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి.

అనంతపురం రూరల్,డిసెంబర్ 26 ప్రభాతవార్త:

క్రీడాలతో మానసిక ఒత్తిడినీ దూరం చేయవచ్చాని రాప్తాడు ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి పేర్కొన్నారు.అనంత రూరల్ మండలం చియ్యేడు గ్రామంలో ఆడుదాం ఆంధ్ర క్రీడా పోటీలను మంగళవారం ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి,మండల,స్థానిక నాయకులతో కలసి ప్రారంభించారు. రూరల్‌లో 764 మంది విద్యార్థులు రిజిస్టర్ చేసుకోగా చియ్యేడు,మన్నీల, పూలకుంట, ఉప్పరపల్లి,ఆకుతోటపల్లి,ఇటుకలపల్లి, కందుకూరు పంచాయితీల క్రీడాలు ఇక్కడ జరగనున్నాయ న్నారు.క్రీడాలతో పిల్లల ఆరోగ్యం మెరుగుపడుతుందనే ఉద్దేశ్యంతో సిఎం జగన్ మోహన్‌రెడ్డి ఈ బృహత్తర కార్యక్రమానికి శ్రీకారం చుట్టారన్నారు. క్రీకెట్, కబడ్డీ,ఖోఖో,వాలీబాల్ క్రీడాపోటీలు జరుగుతాయన్నారు. రాప్తాడు నియోజకవర్గ వ్యాప్తంగా 25 వేల మంది యువకులు క్రీడాల్లో పాల్గొంటున్నారన్నారు. ఈ అవకాశాన్ని క్రీడాకారులు సద్వినియోగం చేసుకో వాలన్నారు.విజేతలుగా నిలిచే జట్ల క్రీడాకారులకు అందజేసే సర్టిఫికెట్లు విలువైనన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ వై.పుల్లయ్య, జెడ్పిటి సి చంద్రకుమార్, వైఎస్ ఎంపిపి చియ్యేడు కృష్ణారెడ్డి, కన్వీనర్ గోవిందరెడ్డి, హెచ్ఎం. రవీంద్రరెడ్డి,సర్పంచ్ గంగాధర్‌రెడ్డి, ఎంపిటిసి సునీల్‌దత్తారెడ్డి, ఉప్పరపల్లి శ్రీనివాసులు,డాక్టర్ శ్రీనివాసులు,పంచాయితీ కార్యదర్శులు మల్లికార్జునరెడ్డి,నరసింహారెడ్డి, ప్రేమ్ కుమార్, రమాదేవి, నాయకులు, కార్య కర్తలు తదితరులు పాల్గొన్నారు.

గ్రామీణ క్రీడాకారుల ప్రతిభను గుర్తింపే ఆడుదాం ఆంధ్ర క్రీడా ముఖ్య ఉద్దేశ్యం

ఆలమూరులో ఆడుదాం ఆంధ్ర క్రీడాను ప్రారంభిస్తున్న దృశ్యం

అనంతపురం రూరల్,డిసెంబర్ 26 ప్రభాతవార్త:

రాష్ట్ర ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాలలోని క్రీడాకారుల ప్రతిభను గుర్తించి వారిని మండల, జిల్లా,రాష్ట్ర,జాతీయ స్థాయి పోటీల వరకు తీసుకపోవాలనే ఉద్దేశ్యం అలాగే ఆరోగ్య సమాజం కోసమే సిఎం జగన్‌మోహన్‌రెడ్డి ఆడుదాం ఆంధ్ర క్రీడాను తీసుకరావడం జరిగిందని ఎంపిటిసి రామ్ములమ్మ,నాయకులు శ్రీకాంత్‌రెడ్డి,వెంకటేశ్వరరెడ్డి,పంచాయితీ కార్యదర్శులు అశోక్‌బాబు, ముత్యాలరెడ్డి, మహేశ్వరరెడ్డి, రామ కృష్ణ, సర్దార్‌వలి తెలిపారు.మంగళ వారం ఆడుదాం ఆంధ్ర క్రీడాను నాయకులు,అధికారులు క్రికెట్,వాలీ బాల్, కబడ్డీ, ఖోఖో, బ్యాడ్మింటన్, క్రీడాలను టాస్ వేసి ప్రారంభించారు .క్రీడాకా రులకు క్రీడా సామాగ్రిని అందజేశారు.మొదటీ రోజు రుద్రంపేట, ఆలమూరు, కట్టకిందపల్లి, కక్కలపల్లి,కాటీగానికాల్వ, అక్కంపల్లి, కురుకుంట, కామారుపల్లి, చిన్నంపల్లి, రాచానపల్లి, కొడిమి, ఎన్ఎన్‌కుంట,సోమలదొడ్డి, తాటీచెర్ల, నారాయణపురన,రూరల్,రాజీవ్‌కాలనీ గ్రామీణ ప్రాంతాలలోని క్రీడాకారులకు పోటీలు నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లోని క్రీడాకారుల నైపుణ్యాలను వెలికి తీసి ఆంధ్ర ప్రదేశ్‌ను క్రీడాశక్తిగా మార్చలనే ఉద్దేశ్యంతో ప్రభుత్వం ఆడుదాం ఆంధ్ర అనే క్రీడా ప్రతిష్టాత్మకంగా తీసుకవచ్చిందని ఈ కార్యక్రమం నేటీ నుంచి వచ్చే నెల 3 వరకు కొనసాగడం జరుగుతుందని కావున ఈ అవకాశంను క్రీడాకారులందరు పాల్గొన్ని తమ ప్రతిభను నిరుపించుకోవా లన్నారు. ఈ కార్యక్రమంలో అనిత, నలప్పరెడ్డి, సచివాలయ ఉద్యోగులు,వలంటర్లీ తదితరులు పాల్గొన్నారు.

బడుగు బలహీన వర్గాలకు అండగా సిపిఐ

- సిపిఐ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి చిన్నప్ప యాదవ్

సిపిఐ జెండాను ఆవిష్కరిస్తున్న దృశ్యం

శింగనమల, డిసెంబర్ 26 ప్రభాతవార్త

బడుగు బలహీన వర్గాలకు అండగా భారత కమ్యునిస్టు పార్టీ అండగా ఉంటుందని సిపిఐ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి చిన్నప్ప యాదవ్ పేర్కొన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని సిపిఐ పార్టీ కార్యాల యంలో భారత కమ్యునిస్టు పార్టీ 99వ వార్షికోత్సవం సందర్భంగా ఆ పార్టీ జెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా రైతు సంఘం ప్రధాన కార్యదర్శి చిన్నప్ప యాదవ్ మాట్లాడుతూ.. పేదల పక్షపాతి, నిత్యం పేదల కో సం బడుగు బలహీన వర్గాల కోసం పాటుపడుతూ ప్రజా పోరాటాలు కొనసాగించడం భారత కమ్యునిస్టు పార్టీలో జరుగుతోందని దేశంలో ఉపాధి హామీ, జాతీయ గ్రామీణ చట్టం సమాచార హక్కు చట్టం, అటవీ హక్కుల చట్టం అనేక చట్టాలను పోరాడి సాధించడంజరిగిందన్నారు. భూస్వామి వ్యవస్థకు వ్యతిరేకంగా కార్పోరేట్ సంఘాలకు వ్యతిరేకంగా పోరాటాలు కొనసాగిస్తూ సామాజిక న్యాయం కోసం అవిశ్రాంతంగా పోరాడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఏపి రైతు సంఘం నియోజకవర్గ అధ్యక్షులు మధు యాదవ్, నారప్ప, చేనేత కార్మిక సంఘం మండల కార్యదర్శి చేనేత మధు, రైతు సంఘం అధ్యక్ష, కార్యదర్శిలు చంద్రశేఖర్, భయ న్న, మునిస్వామి, బాషా, రామ సుబ్బారెడ్డి, కుళ్లాయప్ప, నాగభ యన్న, ఆది, నారాయణ స్వామి, నరసిం హారెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డి, దైవయత్నం, పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

పేద ప్రజల కోసం పోరాటాలు చేసే పార్టీ సిపిఎం

జెండాను ఎగురవేస్తున్న దృశ్యం

రాప్తాడు, డిసెంబర్ 26 ప్రభాతవార్త

పేద ప్రజల కోసం పోరాటాలు చేసే పార్టీ సిపిఐ అని జిల్లా సహాయ కార్యదర్శి చిరుతల మల్లికార్జున అన్నారు. మంగళవారం రాప్తాడు మండల కేంద్రంలో 99వ ఆవిర్భావ దినోత్సవం జరుపుకోవడం జరిగింది. ఈ కార్యక్రమానికి సిపిఐ రాప్తాడు మండల కార్యదర్శి ఆర్.రవీంధ్ర అధ్యక్షత వహించడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి సి.మల్లి కార్జున మాట్లాడుతూ.. 1925 డిసెంబర్ 26న కాన్పూర్‌లో ఆవిర్భవించిన పేద, బడుగు బలహీన వర్గాల అభివృద్ధి, హక్కుల కోసం పోరాటాలు చేసింద న్నారు. తెలంగాణ పోరాటం, కార్మికుల హక్కుల కోసం పోరాటాలు చేస్తున్న పార్టీ సిపిఐ అని పేర్కొన్నారు. దున్నే వాడికి భూమి అనే నినాదంతో ముందుకు సాగుతోందన్నారు. బడుగు, బలహీన, కార్మిక, కర్షక వర్గాల అభ్యున్నతికి నిరంతరం పోరాడుతామని పేర్కొన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజా సమస్యలను గాలికి వదిలేసి తమ ఉనికి చాటు కోసం పాకులాడుతున్నారన్నారు. దీనికి చరమగీతం పాడేలా సమిష్టిగా కృషి చేద్దామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాప్తాడు నియోజకవర్గ కార్యదర్శి పి.రామకృష్ణ, సిపిఐ మండల సహాయ కార్యదర్శి చలపతి, రైతు సంఘం నాయకులు వెంకటరాముడు, నగేష్, సిపిఐ నాయకులు మహ్మద్ రఫి, పెద్దిరాజు, ఎం.నల్లప్ప, మౌలాలి, సీనయ్య, సన్ని పాల్గొన్నారు.

ఆదరణ సేవా హోమ్‌కు టీవీ వితరణ

ఆదరణ సేవా హోమ్‌కు టివి వితరణ చేస్తున్న దృశ్యం

అనంతపురం కల్చరల్, డిసెంబర్ 26 ప్రభాతవార్త

అనంతపురం నగరంలోని సంగమేష్ నగర్‌లో ఉన్న బృందావన్ ట్రేడర్స్ ఏసియన్ పెయింట్ డీలర్స్ వారు తమ సంస్థ 3వ వార్షికోత్సవం శుభ సంద ర్భంగా, సంస్థ యజమా నులు లింగమయ్య, కృష్ణ కిషోర్, బయన్న, ప్రతాప్, వారి కుటుంబ సభ్యులు, మిత్ర బృందం వృద్దులు, మహిళలు, ప్రతిభా వంతులైన పేద విద్యార్థులకు సేవలు అందిస్తున్న ఆజాద్‌నగర్‌లోని ఆదరణ సేవాహోమ్‌కు 40వేలు విలువైన 55 ఇంచుల టివిని నిర్వహకులు తాడిమర్రి లాల్ బాషాకు అందించడం జరిగింది. బృందావన ట్రేడర్స్ వారు మంచి మనస్సుతో ఎల్లప్పుడూ ఆదరణ సేవా సమాజ్ ట్రస్ట్ హోంకు తోడుగా నిలుస్తున్నందుకు వారికి మా ఆదరణ కృతజ్ఞతలు తెలియజేశారు.

అండగా ఉంటాం అధైర్య పడకండి

కుటుంబ సభ్యులను పరామర్శిస్తున్న విశ్వేశ్వర్‌రెడ్డి

కూడేరు, డిసెంబర్ 26 ప్రభాతవార్త

మండల పరిధిలోని కొరకోడు గ్రామంలో హంసపల్లి శివయ్య మృతి చెందారు. విషయం తెలు సుకున్న నియోజకవర్గ ఇన్‌చార్జ్ విశ్వేశ్వర్‌రెడ్డి మంగళవారం అక్క డికి చేరుకుని వారి కుటుంబ సభ్యులను ఓదార్చారు. వారికి అన్ని వేళలా అండగా ఉంటామని భరోసా కల్పించారు. విశ్వతోపాటు వైసీపీ నాయకులు సింగిల్ విండో చైర్మన్ గంగాధర్, జెసిఎస్ కన్వీనర్ దేవేంద్ర, చోళసముద్రం గంగాధర్ తుప్పటి హరి సర్పంచు చంద్రశేఖర్, ఎంపిటిసి శివాలాల్‌రెడ్డి, ఈడిగ ప్రభాకర్ రాకెట్ల ఎరి స్వామి, సిద్దప్ప కోతి ఎర్రప్ప, బోయ గంగాధర్ బోయ రామాంజి, డీలర్ వెంక టేష్, దివాకర్ లాలెప్ప వడ్డే నాగరాజు, కుటుంబ సభ్యులు ఆయన వెంట ఉన్నారు.

డిఇఓను పరామర్శించిన ఎమ్మెల్సీ

డిఇఓకు పుష్పగుచ్ఛం అందజేస్తున్న ఎమ్మెల్సీ రామచంద్రారెడ్డి

అనంతపురం కల్చరల్, డిసెంబర్ 26 ప్రభాతవార్త

పశ్చిమ రాయలసీమ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ రామచంద్రారెడ్డి మంగళవారం అనంతపురం పట్టణంలో డిఈఓ ఎం.సాయిరా ంను తన నివాసంలో మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. త్వరగా ఆరోగ్యంగా కోలుకొని ఉద్యోగంలో చేరాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో అవుస్మా జిల్లా అధ్యక్షులు కుసుమ పుల్లారెడ్డి, ప్రధాన కార్యదర్శి గాజుల చంద్ర, రాష్ట్ర నాయకులు రమణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నియోజకవర్గ ఎస్సీ సెల్ అధికార ప్రతినిధిగా గంజి నరేష్ మాదిగ

నియామకపత్రం అందజేస్తున్న దృశ్యం

రాప్తాడు, డిసెంబర్ 26 ప్రభాతవార్త

మండల పరిధిలోని మరూరు గ్రామానికి చెందిన గంజి నరేష్ మాదిగని మండల నాయకుల సమక్షంలో రాప్తాడు నియోజ కవర్గ ఎస్సీ సెల్ కమిటీ, అధి కార ప్రతినిధిగా (నియమించిన పరిటాల సునీత అలాగే జనవరి 20వ తేదిన ఏపి ఎమ్మార్పిఎస్ ఆధ్వర్యంలో కడపలో జరగబోవు మాదిగ, మాదిగ ఉపకులాల రాజకీయ సమన్వయ మహా సభ పోస్టర్లను పరిటాల సునీత విడుదలచేశారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఆరోగ్య విజ్ఞానవంతమైన ఆంధ్రప్రదేశ్ జగన్మోహన్‌రెడ్డి లక్ష్యం

- క్రీడలే అభివృద్ధికి పాటుపడుతున్న జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం

- క్రీడలను ప్రారంభించిన ఎంపీపీ భోగాతి, ఏడిసిసి బ్యాంకు చైర్‌పర్సన్ లిఖిత.

క్రీడాకారులను పరిచయం చేసుకుంటున్న భోగాతి, లిఖిత

క్రీకెట్ బ్యాటింగ్ ఆడుతున్న ఎంపీపీ భోగాతి మురళీమోహన్‌రెడ్డి

పామిడి, డిసెంబర్ 26 ప్రభాతవార్త

రాష్ట్రాన్ని ఆరోగ్య, విజ్ఞానవంతమైన ఆంధ్రప్రదేశ్‌గా తీర్చిదిద్దాల న్నదే ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి లక్ష్యం అని ఎంపీపీ భోగాతి మురళీమోహ న్‌రెడ్డి, ఏడిసిసి బ్యాంకు చైర్‌పర్సన్ లిఖిత, మాజీ చైర్మెన్ పామిడి వీరాంజ నేయులు, వైసీపీ కిసాన్‌సెల్ రాష్ట్ర కార్యదర్శి లావనూరు మధుసూదన్‌రెడ్డి, పార్టీ పట్టణ కన్వీనర్ జోజోడే కుమార్ పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ఆడుదాం ఆంధ్రా' కార్యక్రమంలో బాగంగా మంగళవారం స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో భోగాతి మురళీమోహన్‌రెడ్డి, ఏడి సిసి బ్యాంకు చైర్‌పర్సన్ లిఖిత, మాజీ చైర్మెన్ పామిడి వీరాంజనేయులు, వైసీపీ కిసాన్‌సెల్ రాష్ట్ర కార్యదర్శి లావనూరు మధుసూదన్‌రెడ్డి, పార్టీ పట్టణ కన్వీనర్ జోజోడే కుమార్ మండల పరిదిలోని ఎద్దులపల్లిలో ఏడిసిసి బ్యాంకు మాజీ చైర్మెన్ పామిడి వీరాంజనేయులు, మాజీ సర్పంచ్ చుక్కలూరు రామకృష్ణారెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరించి క్రీడలను ప్రాంభించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రజల సంక్షేమం, క్రీడల నైపుణ్యాభివృద్ధి కోసం ముఖ్యమంత్రి జగన్మో హన్‌రెడ్డి అహర్నిశలు శ్రమిస్తున్నారని తెలిపారు. క్రీడలు శారీరక దృఢత్వాన్ని పెంపొందించి మానశిక ఉల్లాసాన్ని ఇస్తాయని సమిష్టి పోరాటం ద్వారానే విజయం సాధ్యమవుతుందని సూచించారు. క్రీడాకారుల మధ్య స్నేహ పూర్వక పోటీ ఉండాలని గెలుపు ప్రతిభకు ప్రామాణికం కాదంటూ క్రీడాకారులతో రాష్ట్రానికి ఉజ్వల భవిష్యత్తు ఉందన్నారు. క్రీడల అభివృద్ధికి పాడుపడుతూ క్రీడాకారుకు ప్రోత్సాహాన్ని అందించి వారిలో దాగివున్న నైపుణ్యాన్ని వెలికితీయటానికి జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం 'ఆడుదాం ఆంధ్ర' కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందని తెలియజేశారు. ఓటమి గెలుపుకు నాంది అంటూ జీవితంలో పక్కవాడికి సహాయం చేస్తూ అవకాశాన్ని ఇవ్వాలని ఇది క్రీడల్లోనే సాధ్యమన్నారు. విద్యతో పాటు శారీరక ఎదుగుదలను పెంపొందించుకోవాలని క్రీడాకారులకు సూచించారు. రంగాలేవైనా గెలుపు ఓటమి సహజమేనని క్రీడాకారులు స్నేహ పూర్వక పోటీ తత్వాన్ని అలవర్చుకుంటూ విజయమే లక్ష్యంగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి అప్పాజీరావు, ఎంపిడిఓ ప్రభాకర్. ఈఓఆర్‌డి శశికళ, వైస్ఎంపీపీ కాయల మహేష్, వైసీపీ కిసాన్‌సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి బెల్లాల రమణారెడ్డి, నక్కా ఓబులేసు, ఆర్.సి. వెంకట్రామిరెడ్డి, అక్కిలి శివారెడ్డి, నాగేష్, గ్రాపంచాయతీల కార్యదర్శులు, సచివాలయాల ఉద్యోగులు, క్రీడాకారులు పాల్గొన్నారు.

ప్రతిఒక్కరూ సేవా దృక్పదాన్ని అలవర్చుకోవాలి

- పేదరికాన్ని పారద్రోలటమే లయన్స్‌క్లబ్ లక్ష్యం

- ప్రభుత్వ ఆయూస్ సీనియర్ వైద్యాధికారి డాక్లర్ నల్లపాటి తిరుపతినాయుడు

మహిళను పరీక్షిస్తున్న కంటి వైద్యనిపుణురాలు డాక్టర్ నందినీ

పామిడి, డిసెంబర్ 26 ప్రభాతవార్త

ప్రతిఒక్కరూ సేవా దృక్పదాన్ని అలవర్చుకుని ముందుకు సాగాలని ప్రభుత్వ ఆయూస్ సీనియర్ వైద్యాధికారి, పామిడి వ్యవస్థాపక అధ్యక్షులు డాక్లర్ నల్లపాటి తిరుపతినాయుడు పిలుపునిచ్చారు. లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో బెంగుళూరు శంకరకంటి ఆసుపత్రి, జిల్లా అందత్వ నివారణ సంస్థ వారు మంగళవారం స్థానిక షాధీఖానాలో ఉచిత కంటి మెగా వైద్యశి భిరాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా డాక్టర్ నల్లపాటి తిరుపతినాయుడు మాట్లా డుతూ రాజకీయాలకు అతీతంగా పేదరికాన్ని పారద్రోలటమే లయన్స్‌క్లబ్ లక్ష్యం అన్నారు. కంటిచూపు బాగుంటేనే అందరూ వారి వారి పనులను విజయవంతంగా చేసుకోగలరని చూపు లేకుంటే జీవితం అంధకారమేనని అని తెలియజేశారు.

లయన్స్‌క్లబ్ ద్వార ఆరోగ్యం పరంగా సేవా కార్యక్రమాలను చేప డుతూ తోటివారిని సేవా దృక్పదం వైపుగా నడిపిస్తున్నామని తెలియ జేస్తూ ప్రతిఒక్కరూ సేవా దృక్పదాన్ని అలవర్చు కుంటూ లయన్స్‌క్లబ్ సేవా కార్యక్రమాల్లో బాగస్వాముల కావాలని కోరారు. శంకర కంటి ఆసుపత్రి కంటి వైద్య నిపుణురాలు డాక్టర్ నందినీ మాట్లాడుతూ మానవ జీవిత గమ్యానికి కంటి చూపే మార్గాన్ని చూపిస్తుందని అందువల్ల కళ్ళను నిర్లక్ష్యం చేయకుండా పరీక్ష లు చేయించుకోవాలని పిలుపునిచ్చారు. అనంతరం డాక్టర్ నందినీ కంటి చూపు మందగించిన 220 మం దికి పరీక్షలు చేపట్టి వారిలో 77 మందిని వారిని ఆపరేషన్లకు రెఫర్ చేశారు. కంటి పరీక్షలను చేయించుకోవటానికి వచ్చిన ప్రజలతో షాదీఖానా కిటకిటలా డగా ఉచిత కంటి మెగా వైద్యశి భిరానికి విశేష స్పందన లభించిం ది. కంటి పరీక్షలను చేయించు కోవటానికి వచ్చిన ప్రజలకు అన ంతపురం ఇస్కాన్ టెంపుల్ అధినేత దామోదర్ ప్రభు, గోశాల పర్య వేక్షకులు సుదర్శన్ ప్రభు, అకౌంటెంట్ పృద్వీ అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈకార్యక్రమంలో మానవ హక్కుల సంఘం సౌత్ ఇండియా కార్యదర్శి ఆవుల ప్రసాద్, లయన్స్‌క్లబ్ జిల్లా చైర్‌పర్సన్ డాక్టర్ మురళీకృష్ణ, పామిడి అధ్యక్షురాలు డాక్టర్ శాంతిప్రియ, ఉపాధ్యక్షులు జయరామ్‌రావు, ప్రచార కార్యదర్శి రోషన్‌జమీర్, కోశాధికారి షేక్షావళి, డైరెక్టర్లు సుహాన్ కుమార్, సురేష్ కుమార్, షేక్షావళి, గంగశేఖర్, శంకర కంటి ఆసుపత్రి ఆర్గనైజర్ శివకుమార్, శంకర కంటి, లక్ష్మి ఆసుపత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

టిడిపి ప్రభుత్వంలో విద్యకు, ఆటలకు ప్రాధాన్యత శూన్యం

- నార్పల సత్యనారాయణరెడ్డి

ఆడుదాం ఆంధ్ర కిట్లను పంపిణీ చేస్తున్న దృశ్యం

నార్పల రూరల్, డిసెంబర్ 26 ప్రభాతవార్త

మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల మైదానంలో ఆడుదాం ఆంధ్ర కార్య క్రమాన్ని అధికారులు మంగళవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి మాజీ మార్కెట్‌యార్డుచైర్మన్ నార్పల సత్యనారాయణరెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టిడిపి ప్రభుత్వంలో విద్యకు, ఆటలకు ప్రాధాన్యత శూన్యమన్నారు. వైసిపి ప్రభు త్వంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి గ్రామీణ స్థాయిలో వైపుణ్యం కలిగిన క్రీడాకారులను వెలికి తీసి జిల్లా స్థాయి, రాష్ట్రస్థాయి వరకు క్రీడల్లో రాణించే విధంగా రాష్ట్ర మొత్తం ఆడుదాం ఆంధ్ర అనే కార్యక్రమాన్ని చేప ట్టారు. ఇందులో క్రికెట్, వాలీబాల్, కబడ్డీ, ఖోఖో, సెటిల్ పోటీల్లో నైపు ణ్యం కలిగిన క్రీడాకారులను మండల స్థాయిలో ఎంపిక చేసి జిల్లా స్థాయి, రాష్ట్రస్థాయిపోటీల్లో పాల్గొనే అవకాశం కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు నాగేశ్వరరావు, జెడ్‌పివైస్‌చైర్‌పర్సన్ వేదాంతం నాగరత్న మ్మ, సర్పంచు మన్నీల సుప్రియ, ఉప సర్పంచు గవ్వల శ్రీరాములు, ఎం పిడిఓ దివాకర్, తహశీల్దార్ హరిబాబు, ఎస్ఐ రాజశేఖర్‌రెడ్డి. పంచాయతీ సెక్రటరీ అశ్వత్థనాయుడు, సచివాలయం సిబ్బంది, పిఇటిలు, వైసిపి కార్యక ర్తలు మన్నిల శివయ్య, గిరక పెద్దన్న, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ముగించిన వీర బాల దివాస్ వారోత్సవాలు

మాట్లాడుతున్న ప్రాజెక్టు డైరెక్టర్ శ్రీదేవి

అనంతపురం న్యూటౌన్, డిసెంబర్ 26 ప్రభాతవార్త

గత నెల 22వ తేది నుంచి వీర్ బాల్ దివాస్ వారోత్సవాలు నిర్వహిస్తున్న సందర్భంగా 26వ తేదిన ముగింపు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అనంతపురం పంగల్ రోడ్డులోగల ఆర్డిటి వారి చైల్డ్ కేర్ ఇన్స్ట్యూషన్ ఎర్రిస్వామి, రాగలతా రిజ్వానా వారి ఆధ్వర్యంలో పిల్లలకు క్విజ్, డ్రాయింగ్, పెయింటింగ్, ఎస్సే రైటింగ్ కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. గెలుపొందిన వారికి బహుమతులు సైతం అందించారు. ఈ సం దర్భంగా ప్రాజెక్టు డైరెక్టర్ శ్రీదేవి మాట్లాడుతూ.. పిల్లలందరూ క్రమశిక్షణతో మెలగాలని దేశకట్టి కలిగి ఉండాలని పిల్లలు అన్ని రంగాల్లో ముందుకు రాణించాలని ఇంకా ఈ బాల్ దివాస్ కార్యక్రమాన్ని జరుపుకోవడం ప్రదాన మంత్రి నరేంద్రమోదీ తెలిపిన సందేశాన్ని తెలియజేశారు. ఈవో వన జాక్షి మాట్లాడుతూ.. పిల్లలు క్రమశిక్షణతో మంచి విద్యను అభ్యసించాలని దేశానికి మంచి పౌరులుగా సక్రమంగా సక్రమమైన మార్గంలో ఉండాలని సూచించారు. చంద్రకళ మాట్లాడుతూ.. పిల్లల హక్కులను అందరూ కాపాడాలని, పిల్లలు ఇబ్బందుల్లో ఉన్న ప్పుడు 1098కి సమాచారం ఇవ్వాలని సమాజంలో మంచి పౌరులు గా ఎదగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బాలల సంక్షేమ సమితి ఇన్‌చార్జ్ డిసిపి ఓ వెంకటేశ్వరి, చంద్రరకళ, 10 98 కోఆర్డినేటర్ కృష్ణమా చారి, డిసిపియు, చైల్డ్‌లైన్ సిబ్బంది సంధ్య, సురేష్, సుహాసిని, నిర్మల, వెంకట్ కుమార్, వసంత, రమాదేవి, ఆర్‌డిటి సిబ్బంది పాల్గొన్నారు.

పోస్టర్లను ఆవిష్కరించిన డిఈఓ

పోస్టర్లను ఆవిష్కరిస్తున్న డీఈఓ

అనంతపురం న్యూటౌన్, డిసెంబర్ 26 ప్రభాతవార్త

నిస్వార్థ ఫౌండేషన్ ఆధ్వర్యంలో రూపొందించిన పోస్టర్లను మంగళవారం డీఈఓ వి.నాగ రాజు, డిప్యూటీ డీఈఓలు శ్రీని వాసరావు, శ్రీదేవి ఆవిష్కరి ంచారు. ప్రస్తుతం 10వ తరగతి చదువుతున్న (ప్రభుత్వ) విద్యార్థినీ, విద్యార్థులకు పదవ తరగతి పరీక్షలు ముగిసిన తర్వాత మొదలైన ప్

రాయదుర్గంకి రోడ్లు.. నీళ్లు అందించలేని అసమర్థుడు కాలవ శ్రీనివాసులు

- ఉనికి కోసమే అనునిత్యం నాపై వ్యక్తిగత విసమర్శలు - కాలవపై మండి పడ్డ కాపు

అనంతపురం సిటీ, డిసెంబర్ 26 ప్రభాతవార్త

ఎంపిగా పని చేసి నియోజకవర్గంలో రోడ్లు, సాగునీరు అందించలేని అసమర్థుడు, దద్దమ్మ అని మాజీ మంత్రి కాలవ శ్రీనివాసులుపై రాయదుర్గం ఎమ్మెల్యే కాపు రామచంద్రారెడ్డి ధ్వజమెత్తారు. నగరంలోని ఆర్ అండ్ బి అతిథి గృహంలో మంగళవారం ఆయన విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కాపు మాట్లాడుతూ.. ఐదేళ్ల తన ఎమ్మెల్యే పదవి కాలంలో రెండేళ్లు కరోనాతో కాలం గడిచిందన్నారు. అయినప్పటికీ మిగిలిన రెండేళ్ల ఏడు నెలల కాలంలో గతంలో ఎన్నడూ లేని రీతిలో నియోజక వరాన్ని అభివృద్ధి చేశానన్నారు. నియోజకవర్గంలో రోడ్లు లేని ప్రాంతాలకు 45 రోడ్లు వేయించానన్నారు. అదే విధంగా నియోజకవర్గంలో తాగునీరు అందని 40 గ్రామాలకు తాగునీటిని అందించానన్నారు. మంచి హోదాలో కాలవ శ్రీనివాసులు చేయలేని రోడ్ల సమస్య పరిష్కారం తాగునీటి సమస్య పరిష్కారాన్ని తాను ఎమ్మెల్యేగా పూర్తి చేశానని పేర్కొన్నారు. కాలవ శ్రీనివాసులు మంత్రిగా ఉన్న సమయంలో ప్రజా సంక్షేమం కంటే తన వ్యక్తిగత ధనార్జనకే అత్యధికప్రాధాన్యత ఇచ్చారని, అతను గతంలో పని చేసిన పత్రికలోనే ఈ అంశం ప్రధానంగా ప్రచురితమైందన్నారు. అంతేకాకుండా నియోజ కవర్గంలో 58 చిన్నతరహా చెరువులకు నీరందించి ఈ ప్రాంత రైతాంగాన్ని ఆదుకు నేందుకు డిపిఆర్ తయారీ కోసం రూ.4 కోట్లు మంజూరు చేయించానని పేర్కొన్నారు. అదే పవిధంగా కళ్యాణ దుర్గంలో ప్రధాన రహదారి గతంలో రఘువీరారెడ్డి మంత్రిగా ఉన్న సమయంలో మంజూరు చేయిస్తే తాను చేయించానని కాలవ శ్రీనివాసులు చెప్పుకుంటున్నారని విమర్శించారు. నియోజకవర్గ ప్రజల అభివృద్ధి ఏనాడూ పట్టించుకోని కాలవ శ్రీనివాసులు నియోజకవర్గంలో ఉనికి కోసం అనునిత్యం తనపై వ్యక్తిగత విమర్శలు చేస్తూ తన అనుకూల మీడియాలో వాటిని పబ్లిసిటీ చేయించుకుంటూ తన ఉనికిని చాటుకునే ప్రయత్నం చేస్తున్నారని ఆయన స్పష్టం చేశారు. రాయదుర్గంలో తనకు టికెట్టు మార్పు అంశంలో ముఖ్యమంత్రి వైఎస్.జగన్ మోహన్‌రెడ్డి తనను పిలిపించారంటూ జరుగుతున్న ప్రచారం అవాస్తవమన్నారు. ముఖ్యమంత్రి తనను పిలిపించింది లేదని, వెళ్లింది లేదని ఆయన స్పష్టం చేశారు.

మాట్లాడుతున్న ఎమ్మెల్యే కాపు రామచంద్రారెడ్డి

యువతలో ప్రతిభను వెలికితీయడమే ఆడుదాం ఆంధ్ర లక్ష్యం

- ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి

పుట్టపర్తి రూరల్, డిసెంబర 26, ప్రభాతవార్త

యువతలో ప్రతిభను వెలికితీయడమే లక్ష్యంగా ఆడుదాం ఆంధ్ర అనే కార్యక్రమాన్ని ప్రభుత్వం చేపట్టిందని పుట్టపర్తి శాసన సభ్యులు దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం పుట్పటర్తి మున్సిపాలిటీ రిదిలోని ఎనుములపల్లి ఉన్నత పాఠశాలలో జరిగిన క్రీడా పోటీలకు ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభించారు. పోటీకి హాజరైన క్రీడాకారులకు సామాగ్రిని అందించి ఉత్సాహపరిచారు. ఈ సందర్భంగాఎమ్మెల్యే మాటాడుతూ, యుత ఎక్కువగా సెల్‌ఫోన్‌లకు, టీవిలకే పరిమితమౌతు న్నదని, వారిలో ఉన్న ప్రతిభను గుర్తించడం లేదన్నారు. ముఖ్యమంత్రి యువత కోసమే వాలీబాల్, బ్యాడ్మింటన్, ఖోఖో, కబడ్డీ, క్రికెట్ తదితర క్రీడలను నిర్వహించి గ్రామీణ, మండల, జిల్లా, రాష్ట్ర స్థాయిల పోటీలు నిర్వహించి మంచి క్రీడాకారులను వెలికి తీసేందుకు కృషి చేస్తున్నారన్నారు. గెలుపోటములు ఎలా ఉన్నా యువతలో దాగి ఉన్న ప్రతిభను వెలికితీయడం, మంచి క్రీడాకారులుగా తీర్చి దిద్దడమే ప్రభుత్వం ముఖ్య ఉద్దేశ్యమన్నారు. అనంతరం క్రీడా కారులకు సామాగ్రిని అందించి, బ్యాడ్మింటన్ పోటీలలో ఎమ్మెల్యే స్వయంగా పాల్గొని ప్రారంభిం చారు. ఈ కార్యక్రమంలో ఆర్‌డిఓ భాగ్యరేఖ, మున్సిపల్ కమీషనర్ రాం భూపాల్‌రెడ్డి, జిల్లా వ్యవసాయ సలహా మండలి ఛైర్మన్ ఆవుటాల రమణారెడ్డి, మున్సిపల్ ఛైర్మన్‌తుంగా ఓబుళపతి, తహశీల్దార్ నవీన్‌కుమార్, వైస్‌ఛైర్మన్ తిప్పన్న, పుడా ఛైర్‌పర్సన్ లక్ష్మినరసమ్మ, కౌన్సిలర్లు చెరువు భాస్కర్ రెడ్డి, సూర్య గౌడ్, వైసిపి రాష్ట్ర మహిళ కార్యదర్శి సాయిలీల, సచివాలయ సిబ్బంది, ఉపాధ్యాయ బృందంతదితర వైసిపి నాయకులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి

అక్కంపల్లి పంచాయితీ అభివృద్ధికి అన్నీ విధాలుగా కృషి చేస్తున్నా

రాష్ట్ర ప్రజల సంక్షేమానికి పాటుపడుతున్న ప్రభుత్వర జగనన్న ప్రభుత్వామే - ఇంత మేలు చేసిన ముఖ్యమంత్రిని మళ్లీ ఆశ్వీదించాలని ప్రజలను కోరిన - ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి - గ్రామంలో ప్రతి కుటుంబానికి జరిగిన మంచిని అడిగితెలుసుకున్న ఎమ్మెల్యే,

అనంతపురం రూరల్,డిసెంబర్26ప్రభాతవార్త:

అనంత రూరల్ మండలం అక్కంపల్లి పంచాయితీ అభివృద్ధికి అన్నీ విధాలుగా కృషి చేయడం జరుగుతుందని రాష్ట్రంలోని ప్రజల సంక్షేమానికి పాటుపడుతున్న ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డినేని ఇంత మంచి చేసిన సిఎంను మళ్లీ ఆశ్వీదించాలని ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి ప్రజలను కోరారు. అనంతరం రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు రాప్తాడు నియోజకవర్గం అనంత రూరల్ మండలం అక్కంపల్లి పంచాయితీ లో మంగళవారం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని సర్పంచ్ మల్లెల పుష్పా వతి లింగమయ్య,స్థానిక,మండల నాయకులతో కలిసి ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి చేపట్టి గ్రామంలోని ఇంటింటికి వెళ్లి వైకాపా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అమలు చేసిన సంక్షేమ పథకాలు అందుతున్నయా అన్ని ప్రజలను అడిగి తెలుసుకున్ని ప్రభుత్వం చేస్తున్న మంచి పనులను గురించి వివరించారు.ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలన్నీ అమలు చేసిన ఘనత సిఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికే తక్కుతుందన్నారు. గతంలో ఎన్నో ప్రభుత్వాలు చూశాము కాని ఏ ప్రభుత్వంలోనైనా నాలుగు సంవత్సరాల కాలంలో ఒక్కో కుటుంబానికి లక్షల రూపాయాలు అకౌంట్‌లో పడ్డాయా అదే వైకాపా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పార్టీలకు,కులాలకు, మతాలకు అతీతంగా అర్హతే ప్రామాణికంగా సంక్షేమ పథకాలు అమలు చేసి ఎలాంటీ అవినీతికి తావులేకుండా నేరుగా మహిళాల ఖాతాల్లో డబ్బులు జమచేయడం జరుగుతుంది అన్నారు. ఇంత మేలు చేసే ముఖ్యమంత్రిని గతంలో ఎప్పుడైనా చూశారని ఇలాంటీ సిఎం జగన్ మోహన్‌రెడ్డికి రాబోయే ఎన్నికల్లో మీ ఆశీస్సులు కావాలని ప్రజలను కోరారు. ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలతో ప్రజల్లో ప్రభుత్వానికి ఎంతో ఆదరణ వస్తుందన్నారు. అడుగడుగునా ఆప్యాయత, ఆత్మీయ పలకరింపులు జగన్ ప్రభుత్వంలో మాకు ఈ మంచి జరిగిందని ప్రజలే చెప్పుకున్న పరిస్థితి అక్కం పల్లి గ్రామంలో చోటు చేసుకుంది.ఎన్నికల సమయంలో నియోజకవర్గంలోని ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీ నేర్వచడం జరుగుతుందని ప్రజలకు తెలిపారు. అనంతరం ఎన్ఆర్ కాలనీ నుంచి వైఎస్సా ఆర్ కాలనీ వరకు 1 కీలో మీటరు మేర రూ.50 లక్షలతో సిసి రోడ్డు నిర్మాణానికి భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిపిలు, ఎంపిటీసిలు, కన్వీనర్లు,మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్లు, సర్పంచులు, మండల వైకాపా నాయకులు,స్థానిక నాయకులు,కార్యకర్తలు, సచివాలయ కన్వీనర్లు, మండల స్థాయి అధికారులు,సచివాలయ సిబ్బంది,వలంటర్లీ, తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాల బుక్స్‌ను ప్రజలకు అందిస్తున్న దృశ్యం

ముఖ్యమంత్రి దృష్టికి సమగ్రశిక్ష ఉద్యోగుల సమస్యలు

పుట్టపర్తి, డిసెంబర్ 26, ప్రభాతవార్త

సమగ్రశిక్ష ఉద్యోగులు చేపట్టిన నిరాహార దీక్షను, వారి డిమాండ్ల పై పుట్టపర్తి శాసన సభ్యులు దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి, పశ్చిమ రాయలసీమ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎం.వి.రామచంద్రరెడ్డిల దృష్టికి వైఎస్ఆర్‌టిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి పి.వి.రమణారెడ్డితో పాటు జెఎసి సభ్యులు తీసుకెళ్ళారు. దీంతో వారు వెంటనే ప్రభుత్వ సలహాలదారు సజ్జల రామకృష్ణారెడ్డితో మాట్లాడడం జరిగిందని, వారి న్యాయమైన డిమాండ్ల పరిష్కరించడానికి తప్పక కృషి చేస్తామని హామీ ఇచ్చినట్లు తెలియజేశారు. విజయవాడకు వెళ్ళి నేరుగా వారి సమస్యలను చర్చించి పరిష్కరించేందుకు కృషి చేస్తామని, తద్వారా సమ్మెను విరమిం పజేస్తామని హామీ ఇచ్చినట్లు తెలియజేశారు. ఇందుకు సమగ్రశిక్ష ఉద్యోగులు కూడా ప్రభుత్వానికి తప్పక సహకరిస్తామని తెలియజేసినట్లు తెలిపారు.

ఎస్‌పిని కలసిన ఎమ్మెల్సీ, వైఎస్ఆర్‌టిఎఫ్ నాయకులు : శ్రీసత్యసాయి జిల్లా ఎస్‌పి ఎస్.వి.మాధవ రెడ్డిని పశ్చిమ రాయలసీమ ఉధ్యాయ ఎమ్మెల్సీ ఎం.వి.రామచంద్రారెడ్డి, శ్రీసత్యసాయి జిల్లా వైఎస్ఆర్‌టిఎఫ్ ప్రధాన కార్యదర్శి పి.వి.రమణారెడ్డిలు ఇతర ఉపాధ్యాయ బృందంతో కలుసుకున్నారు. ఎస్‌పి కార్యాలయంలో జిల్లా ఎస్‌పిని మర్యాదపూర్వకంగా కలుసుకున్నట్లు తెలియజేశారు. జిల్లాలో శాంతి భద్రతల పరిరక్షణకు ఎస్‌పి అవిశ్రాంత కృషి చేస్తున్నారని వారు కొనియాడారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు శ్రీని వాస రెడ్డి, మధు, రామ్మోహన్ రెడ్డి, భాస్కర్ రెడ్డి పుల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే , ఎమ్మెల్సీ లకు వినతిపత్రం సమర్పిస్తున్న దృశ్యం

ఎస్‌పి ఎస్.వి.మాధవ రెడ్డిని సత్కరి స్తున్న ఎమ్మెల్సీ, వైఎస్ఆర్‌టిఎఫ్ నాయకులు

నమ్మకం లేక..నష్టపోలేక..!ః నివారణ చర్యలు చేపడుతున్న రైతులు

యాడికి(తాడిపత్రి),డిసెంబరు26,ప్రభాతవార్తః పోలీసులు వెంటనే నియంత్రికల చోరీని అరికడతారని, ధ్వంసమైన వాటి స్థానంలో వెంటనే విద్యుత్తు అధికారులు నియంత్రికలు ఏర్పాటు చేస్తారనే నమ్మకం లేక రైతులే నివారణ చర్యలకు దిగుతున్నారు. పొలాల్లో ఏర్పాటు చేసుకున్న నియంత్రికల వద్దకు వెళ్లర్లను తీసుకొనిపోయి టాకాలు పెట్టిస్తూ వాటిని ధ్వంసం చేసే వీలు లేకుండా చర్యలు తీసుకుంటున్నారు. నియంత్రికల ధ్వంసంతో ఆస్తి నష్టమేగాక పంట కూడా నష్టపోవాల్సి వస్తోందని ఇది భరించలేకే నివారణ చర్యలకు దిగాల్సి వస్తోందని అన్నదాతలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.పంట దిగుబడి సక్రమంగా లేని ప్రస్తుత పరిస్థితుల్లో ఈ ఖర్చులు అదనంగా భరించాల్సి వస్తోందని వారు చెబుతున్నారు. ఇప్పటి వరకు బోరుబావుల్లోని మోటార్లకు ఏర్పాటు చేసుకున్న కేబుల్ తీగలను మాత్రమే దొంగలించేవారని, చాలా కాలం విరామం తర్వాత తాడిపత్రి పరిధిలో మళ్లీ విద్యుత్తు నియంత్రికల ధ్వంసానికి దుండగులు తెరతీశారని రైతులు వాపోతున్నారు. విద్యుత్తు నియంత్రికలు ధ్వంసం చేస్తూ అన్నదాతలను ఆవేదనకు గురిచేస్తున్న చోరులను పోలీసులు సాధ్యమైనంత త్వరగా గుర్తించాలని పలువురు అన్నదాతలు కోరుతున్నారు.

ముందస్తు జాగ్రత్తలు తీసుకుంటున్న రైతులు

నియంత్రికలు ధ్వంసం చేయకుండా రైతులే చేపడుతున్న నియంత్రణ చర్యలు

క్రీడాకారులకు సువర్ణ అవకాశం

- ఆడుదాం ఆంధ్ర ప్రారంభోత్సవంలో దీపిక

హిందూపురం, డిసెంబర్ 26 ప్రభాతవార్త

పల్లె నుండి పట్టణాల వరకు అన్ని ప్రాంతాల్లోని విద్యార్థుల్లో పదును పెట్టేందుకు ఆడుదాం ఆంధ్ర ఒక సువర్ణ అవకాశమని వైసిపి ఇన్‌చార్జ్ దీపిక వేణు పేర్కొన్నారు. స్థానిక ఎంజిఎం క్రీడామైదానంలో మంగళవారం లాంచనంగా ఆమె కార్యక్రమాన్ని ప్రారంభించారు. ప్రధాన రహదారుల్లో మారథాన్ ర్యాలీ నిర్వహించారు. తదుపరి జరిగిన కార్యక్రమంలో విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. దీపికతో పాటు మున్సిపల్‌చైర్‌పర్సన్ ఇంద్రజ క్రికెట్ ఆడి లాంచనంగా క్రీడలు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్‌యార్డుచైర్‌పర్సన్ ఫిర్దోస్‌భానుఖలీల్, వైస్‌చైర్మన్ మహేంద్ర, శ్రీరామరెడ్డి, కమీషనర్ ప్రమోద్‌కుమార్, వైసిపి కన్వీనర్లు సిపిసి సాదిక్, సి.రాము, నరేష్, కౌన్సిలర్లు, నాయకులు, వివిధ పాఠశాలల విద్యార్థులు, పిడిలు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

ఆడుదాం ఆంధ్రను ప్రారంభించిన ఎమ్మెల్యే

గుంతకల్లు టౌన్, డిసెంబర్ 26 ప్రభాతవార్త

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఆడుదాం ఆంధ్ర క్రీడాపోటీలను మంగళవారం స్థానిక రైల్వేగ్రౌండ్‌లో ఎమ్మెల్యే వై.వెంకటరామిరెడ్డి ప్రారంభించారు. గ్రామ స్థాయి నుండి రాష్ట్రస్థాయి వరకు 47 రోజుల పాటు కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు. అనంతరం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడారు. గతంలో ఏ ప్రభుత్వం క్రీడలను ఇంతగా ప్రోత్సహించలేదన్నారు. వైసిపి కోట్లాది రూపాయలు వెచ్చించి క్రీడలను ప్రోత్సహిస్తోందన్నారు. గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లోని యువతీ యువకల్లో దాగి వున్న ప్రతిభను వెలికి తీయడమే ఆడుదాం ఆంధ్ర ఉద్దేశ్యమన్నారు. కబడ్డీ, క్రికెట్, వాలీబాల్, ఖోఖో, బ్యాడ్మింటన్, తదితర క్రీడలు నిర్వహించనున్నట్లు తెలిపారు. అందుకు అవసరమైన క్రీడాసామాగ్రిని కూడా ప్రభుత్వమే అందచేస్తుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. అంతకుముందు మున్సిపల్‌చైర్‌పర్సన్ భవాని, కమీషనర్ మల్లికార్జున ఆధ్వర్యంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు.

క్రికెట్ ఆడుతూ పోటీలను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే వైవిఆర్

సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే

పట్టణంలో ఆడుదాం ఆంధ్రా

కార్యక్రమాన్ని ప్రారంబిస్తున్న ప్రభుత్వ విప్ కాపు

రాయదుర్గం, డిసెంబర్ 26 ప్రభాతవార్త:

పట్టణంలోని జూనియర్ కాలేజీ మైదానంలో మంగళవారం ఆడుదాం ఆంధ్రా కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ప్రభుత్వ విప్ కాపు రామచంద్రారెడ్డి హాజరై కార్యక్రమాన్ని ప్రారంబించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల ఆరోగ్యం దృష్ట్యా ఈ కార్యక్రమాన్ని ముఖ్య మంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ప్రవేశపెటినట్లు తెలిపారు. ఈ కార్యక్రమం నిరంతరం కొనసాగుతుందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్‌పర్సన్ పొరాళ్ల శిల్ప, వైస్ ఛైర్మెన్లు వలీబాషా, శ్రీనివాస్ యాదవ్, వైసిపి కౌన్సిలర్లు, వైకాపా నాయకులు శీన, శివ, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

29న అనంతలో సామాజిక సాధికార బస్సు యాత్ర

- సభా ప్రాంగణాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే అనంత

బస్సు యాత్ర సభా ప్రాంగణాన్ని పరిశీలిస్తున్న ఎమ్మెల్యే అనంత

అనంతపురం సిటీ, డిసెంబర్ 26 ప్రభాతవార్త

వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సామాజిక సాధికార బస్సు యాత్ర ఈ నెల 29న అనంతపురం నగరంలో నిర్వహించనున్నారు. నగరంలోని పాతూరు గాంధీ విగ్రహం వద్ద నిర్వహించనున్న సామాజిక సాధికార బస్సు యాత్ర ప్రాంగణాన్ని మంగళవారం అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకట రామిరెడ్డి పరిశీలించారు. బహిరంగ సభ నిర్వహణకు అవసరమైన వేదిక ఏర్పాట్లు, సభ నిర్వహించాల్సిన తీరు, పార్కింగ్ వంటి ఏర్పాట్లను నేతలతో కలిసి చర్చించారు. పెద్ద ఎత్తున వైసీపీ ప్రజా ప్రతినిధులు, పార్టీ శ్రేణులు ప్రజలు హాజరు కానున్న సమావేశానికి ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై నేతలతో చర్చించారు. ట్రాఫిక్ మళ్లింపుపై సిఐ రెడ్డెప్పతో చర్చించారు. కార్యక్రమంలో నగర మేయర్ వసీం, డిప్యూటీ మేయర్లు వాసంతి సాహిత్య, కొగటం విజయ భాస్కర్‌రెడ్డితోపాటు పలువురు కార్పోరేటర్లు, నాయకులు పాల్గొన్నారు.

అమెరికాలో రౌండ్‌టేబుల్ సమావేశానికి రాయలచెరువు గ్రామవాసి ఎంపిక

యాడికి, డిసెంబర్ 26 ప్రభాతవార్త

మండలంలోని రాయలచెరువు గ్రామానికి చెందిన ఎల్ఐసి ఏజెంట్ మంగళ సంజీవరాయుడు ఎంఎ-2024 ఫిబ్రవరి మాసంలో అమెరికాలో నిర్వహించే రౌండ్ టేబుల్ సమావేశానికి ఎంపికైనట్లు తాడిపత్రి ఎల్ఐసి బ్రాంచ్ మేనేజర్ కృష్ణమోహన్ తెలిపారు. సంజీవరాయుడు వృత్తి రీత్యా ఎల్ఐసి ఏజెంట్, ఒకే ఏడాది 150 మందితో తొలి విడత ప్రీమియంగా దాదా పు 30 లక్షల రూపాయలు ఎల్ఐసి సంస్థకు బీమా సొమ్ములు చెల్లించడం వల్ల, ఎల్ఐసి తాడిపత్రి శాఖ అధికారులతో పాటు జాతీయ అంతర్జాతీయ గుర్తింపు పొందినట్లు మేనేజర్ కృష్ణమోహన్ తెలిపారు. తమ శాఖలో ఈ ఏడాది 5 మంది ఎండిఆర్‌టినకు ఎంపికైనట్లు ఆయన తెలిపారు. మంగళవారం తాడిపత్రిశాఖ కార్యాలయంలో ఉన్నతాధికారులు పూలమాలలు, శాలువాలతో ఘనంగా సత్కరించారు. సంజీవ రాయుడు ఒకవైపు బీమా ఏజెంట్‌గా విధులు నిర్వహిస్తూ మరోవైపు యాడికి మండలంలోని తూట్రాళ్లపల్లి గ్రామ పంచాయతీకి సర్పంచుగా చక్కగా విధులు నిర్వహిస్తున్నట్లు గ్రామ ప్రజలు పేర్కొన్నారు. ఉన్నతమైన ఈ అవార్డు రావడం పట్ల ప్రజలు, స్నేహితులు, కుటుంబసభ్యులు హర్షం వ్యక్తం చేశారు.

సంజీవరాయుడును సన్మానిస్తున్న బాంచ్ మేనేజర్, సిబ్బంది

శ్రీవారి సేవలో జాయింట్ కలెక్టర్

కదిరి, డిసెంబర్ 26 ప్రభాతవార్త

ప్రసిద్ధి గాంచిన శ్రీమత్‌ఖాద్రి లక్ష్మినరసింహస్వామి దేవాల యంను మంగళవారం జిల్లా జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్ సందర్శించి ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు, అధికారులు, అర్చకులు ఘన స్వాగతం పలికారు. పూజా కార్యక్రమాల అనంతరం జాయింట్ కలెక్టర్‌ను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఆర్డిఓ వంశీకృష్ణ, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ఆడుదాం ఆంధ్ర క్రీడా పోటీలను ప్రారంభించిన ఎమ్మెల్యే కేతిరెడ్డి

బ్యాటింగ్ చేస్తూ పోటీలను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే కేతిరెడ్డి

తాడిపత్రిరూరల్, డిసెంబర్ 26 ప్రభాతవార్త

మండలంలోని పెద్దపొలమడ క్రీడామైదానంలో ఆడుదాం ఆంధ్ర క్రీడా పోటీలను మంగళ వారం ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి ప్రారంభించారు. ఇందులో భాగంగా ఎమ్మెలే్య కేతిరెడ్డి పెద్దారెడ్డి బ్యాటింగ్ చేయగా ఆర్డీఓ గ్రంధి వెంకటేష్ బౌలింగ్ చేసి పోటీలను ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లోని క్రీడాకారుల్లో దాగివున్న క్రీడానైపుణ్యతను వెలికి తీసేందుకు ప్రభుత్వం ఈ కార్యక్రమం చేపట్టిందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డిఎస్‌పి గంగయ్య, సిఐ శంకర్‌రెడ్డి, రూరల్ ఎస్ఐ గౌస్, మున్సిపల్ కమీషనర్ రవి, తహశీల్దార్ అలెగ్జాండర్, ఎంపిడిఓ రంగారావు, ఎంఇఓ నాగరాజు, ఇతర అధికారులు, ప్రజాప్రతినిధులు, వైసిపి నాయకులు, విద్యార్థులు, క్రీడాకారులు, తదితరులు పాల్గొన్నారు.

నేను అవినీతి చేసి ఉంటే ఏ చర్యలకైనా సిద్ధమే

- వైసిపి జిల్లా అధ్యక్షులు పైలా నరసింహయ్య

విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న పైలా నరసింహయ్య

తాడిపత్రిఅర్బన్, డిసెంబర్ 26 ప్రభాతవార్త

నేను అవినీతి చేసి వుంటే ఏ చర్యలకైనా సిద్ధమే అంటూ వైసిపి జిల్లా అధ్యక్షులు పైలా నరసింహ య్య పేర్కొన్నారు. పట్టణంలోని అశోక్ పిల్లర్ వద్ద వున్న సిద్ధి బాష దర్గాలో ప్రమాణం చేసిన అనంతరం మీడియా సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొందరు వ్యక్తులు నా ఎదుగుదల చూసి ఓర్వలేక నాపై అవినీతి ఆరోపణలను సోషల్ మీడియాలో ప్రచారం చేస్తున్నారన్నారు. నేను తప్పు చేశానని వారు నిరూపిస్తే ఎటువంటి చర్యలకైనా సిద్ధమేనన్నారు. కొందరు వ్యక్తులు యర్రగుంటపల్లి వద్ద వున్న భూములను అక్రమంగా నేను సంపాదించానని అంటున్నారన్నారు. వారికి చెప్పేది ఒక్కటే నేను ఎప్పటికి తప్పు చేయనని దైవంపై ప్రమాణం చేస్తున్నానని ఆయన పేర్కొన్నారు.

బహిరంగ వేలము ప్రకటన

హిందూపురం పురపాలక సంఘమునకు చెందిన లేపాక్షి రోడ్, డి.బి. కాలని నందు గల పద్మశ్రీ కల్లూరు సుబ్బారావు మిని మార్కెట్ నందు ఖాళీగా ఉన్న 33 షాపు రూములకు మరియు పరిగి బస్టాండ్ ఆవరణలోని 24 ఖాళీ స్థలములకు బహిరంగ వేలము ద్వారా బాడుగలకు కేటాయించవలసియున్నది.

షాపు రూము నెం.	వేలము వేయు వివరములు	డిపాజిట్ మొత్తము	సాల్వేన్సీ మొత్తము	వేలము తేది
పద్మశ్రీ కల్లూరు సుబ్బారావు మిని మార్కెట్ - గెజెట్‌నెం. 12/2019 లో పొందుపరచిన మేరకు రిజర్వేషన్లు పాటించబడును.				
1	జనరల్	రూ. 25,000/-	రూ. 1,00,000/-	09.01.2024
2	ఎస్.సి.	రూ. 25,000/-	రూ. 1,00,000/-	09.01.2024
3	జనరల్	రూ. 25,000/-	రూ. 1,00,000/-	09.01.2024
4	బిసి - NB	రూ. 25,000/-	రూ. 1,00,000/-	09.01.2024
5	జనరల్	రూ. 25,000/-	రూ. 1,00,000/-	09.01.2024
6	PH	రూ. 25,000/-	రూ. 1,00,000/-	09.01.2024
7	ఎస్.సి.	రూ. 25,000/-	రూ. 1,00,000/-	09.01.2024
8	ఎస్.టి.	రూ. 25,000/-	రూ. 1,00,000/-	09.01.2024
9	జనరల్	రూ. 25,000/-	రూ. 1,00,000/-	09.01.2024
10	బిసి - NB	రూ. 25,000/-	రూ. 1,00,000/-	09.01.2024
11	జనరల్	రూ. 25,000/-	రూ. 1,00,000/-	09.01.2024
12	జనరల్	రూ. 25,000/-	రూ. 1,00,000/-	09.01.2024
21	జనరల్	రూ. 25,000/-	రూ. 1,00,000/-	09.01.2024
22	ఎస్.సి.	రూ. 25,000/-	రూ. 1,00,000/-	09.01.2024
23	జనరల్	రూ. 25,000/-	రూ. 1,00,000/-	09.01.2024
24	జనరల్	రూ. 25,000/-	రూ. 1,00,000/-	09.01.2024
25	ఎస్.టి.	రూ. 25,000/-	రూ. 1,00,000/-	09.01.2024
26	జనరల్	రూ. 25,000/-	రూ. 1,00,000/-	09.01.2024
27	ఎస్.సి.	రూ. 25,000/-	రూ. 1,00,000/-	09.01.2024
28 to 35	జనరల్	రూ. 25,000/-	రూ. 1,00,000/-	09.01.2024
36	ఎస్.సి.	రూ. 25,000/-	రూ. 1,00,000/-	09.01.2024
37	జనరల్	రూ. 25,000/-	రూ. 1,00,000/-	09.01.2024
24 Nos.	పరిగి బస్టాండ్ ఆవరణములోని ఖాళీ స్థలములు (గెజెట్‌నెం. 93/2023)	రూ. 50,000/- ఒక్కొక్క ఖాళీ స్థలమునకు	రూ. 1,00,000/- ఒక్కొక్క ఖాళీ స్థలమునకు	09.01.2024

సదరు షాపు రూములకు / ఖాళీ స్థలములకు పై తెలిపిన గుడ్‌విల్, సాల్వేన్సీ తేది